RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో
తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను
జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.
9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 11 సంచిక : 58 శనివారం 11 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## హైదరాబాద్ అభివృద్ధికి
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హైదరాబాద్‌లో రెండు సంవత్సరాల్లో రూ.20 వేల కోట్లు కేటాయించి చేపట్టిన పనుల ఫలితాలు ఇప్పుడే కనిపిస్తున్నాయి
- ఈ పనులు నగర రూపురేఖలను మార్చబోతున్నాయని ఆశాభావం వ్యక్తం
- ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఉచితంగా విద్య
- రూ.11,500 కోట్ల బడ్జెట్ కేటాయించి పాఠశాలల నిర్మాణానికి టెండర్లు
- హైదరాబాద్ నగరంలో దేశంలోని ఇతర ఏ నగరాల్లో లేనివిధంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు, మంచినీటి సరఫరా



హైదరాబాద్‌లో రెండు సంవత్సరాల్లో రూ.20 వేల కోట్లు కేటాయించి చేపట్టిన పనుల ఫలితాలు ఇప్పుడే కనిపిస్తున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ పనులు నగర రూపురేఖలను మార్చబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.నగర సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రియల్ ఎస్టేట్ వేగంగా దూసుకెళ్తుందని పేర్కొన్నారు. నరెడ్కో 15వ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయదుర్గంలో ఎకరం రూ.177 కోట్లు పలికిందని గుర్తు చేశారు. మధ్య,

- మిగతా 2 లో

## హైదరాబాద్‌లో రూ.1 కోటి విలువైన
# డ్రగ్స్‌ను పట్టుకున్న పోలీసులు

- మల్కాజ్‌గిరి ఎస్ఓటీ, కీసర పోలీసుల సంయుక్త ఆపరేషన్
- 7 కిలోల ఓపీఎం, 2 కిలోల పాపిస్ట్రా డ్రగ్స్ స్వాధీనం
- డ్రగ్స్ కేసుకు సంబంధించి ఒకరి అరెస్టు, మరో నిందితుడి కోసం గాలింపు
- ఈగిల్ టీమ్ మరో విజయవంతమైన ఆపరేషన్ నిర్వహించింది



హైదరాబాద్ నగరంలో రాచకొండ పోలీసులు రూ. 1 కోటి విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మల్కాజ్‌గిరి ఎస్ఓటీ, కీసర పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 7 కిలోల ఓపీఎం,

- మిగతా 2 లో

## తెలంగాణలో డీజీపీ ఎదుట లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులు



- కుంకటి వెంకటయ్య, మొగిలిచర్ల వెంకట్రాజు, తోడెం గంగ లొంగిపోయినట్లు డీజీపీ వెల్లడి
- సైద్ధాంతిక విభేదాల కారణంగా పోలీసులు ఇచ్చిన పిలుపుతో లొంగిపోయారన్న డీజీపీ
- ఇటీవలి కాలంలో 403 మంది మావోయిస్టులు లొగిపోయారని వెల్లడి

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట ముగ్గురు కీలక మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టులతో వచ్చిన సైద్ధాంతిక విభేదాల కారణంగా, పోలీసులు ఇచ్చిన పిలుపు మేరకు వారు లొంగిపోయినట్లు డీజీపీ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కుంకటి వెంకటయ్య

- మిగతా 2 లో

## అంజన్ యాదవ్
# ఇంటికి పొన్నం




- పలువురు కాంగ్రెస్ అగ్రనేతలు
- పార్టీ తనకు టిక్కెట్ కేటాయించకపోవడంతో మనస్తాపానికి గురయ్యానన్న అంజన్ కుమార్
- కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న తనను ఇప్పుడు పక్కన పెట్టడమేమిటని ప్రశ్న
- పార్టీలో తాను చాలా సీనియర్ నాయకుడినన్న అంజన్ కుమార్
- అంజన్ కుమార్ పోటీలో ఉండాలని చాలామంది భావించారన్న పొన్నం ప్రభాకర్

# ట్రంప్ కు దక్కని నోబెల్ శాంతి బహుమతి

- తీవ్రంగా స్పందించిన వైట్ హౌస్
- 2025 నోబెల్ శాంతి పురస్కారంపై రేగిన వివాదం
- వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోకు అవార్డు
- నోబెల్ కమిటీ నిర్ణయాన్ని తప్పుబట్టిన వైట్ హౌస్
- శాంతి కంటే రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపణ
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆమె చేసిన కృషికి ఈ గుర్తింపు




# మరియా కొరీనా మచాడోకు నోబెల్ శాంతి పురస్కారం

- ట్రంప్‌నకు నిరాశ
- నోబెల్ శాంతి పురస్కారం ఆశించిన ట్రంప్‌నకు నిరాశ
- 2025 సంవత్సరానికి నోబెల్ శాంతి బహుమతి ప్రకటన
- వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోకు అత్యున్నత పురస్కారం
- నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఆమె చేస్తున్న పోరాటానికి గుర్తింపు
- ప్రజాస్వామ్య హక్కుల కోసం అలుపెరగని కృషి చేస్తున్నారని కమిటీ ప్రశంస
- ప్రాణహాని ఉన్నా దేశం విడిచి వెళ్లని ఆమె ధైర్యాన్ని కొనియాడిన నోబెల్ కమిటీ
- ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెచ్చి, శాంతియుత మార్పు కోసం కృషి చేస్తున్నారని వెల్లడి




## ఏపీలో మరో భారీ అగ్ని ప్రమాదం
# రూ. 500 కోట్ల ఆస్తి నష్టం

- సింగరాయకొండ సమీపంలోని పొగాకు పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం
- విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించిన అగ్నిమాపక సిబ్బంది
- బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ఘటనను మరవకముందే మరో అగ్నిప్రమాదం
- అగ్ని ప్రమాదంతో పెద్దఎత్తున మంటలు రావడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురయ్యారు



ఇటీవల కాలంలో ఏపీలో అగ్ని ప్రమాదాలు అధికంగా చోటుచేసుకుంటున్నాయి. కొద్దిరోజుల క్రితం కోనసీమ జిల్లాలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ఘటనను మరవకముందే మరో అగ్నిప్రమాదం వాటిల్లింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి పరిశ్రమలో మంటలన్నీ వ్యాపించాయి. ఈ ఘటన ప్రకాశం జిల్లాలోని పొగాకు పరిశ్రమలో చోటుచేసుకుంది.ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ సమీపంలోని పొగాకు పరిశ్రమలో భారీ ఎత్తున అగ్ని ప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి పరిశ్రమ మొత్తమంతా వ్యాపించాయి. హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది

- మిగతా 2 లో

# విశాఖ ఇక మినీ ముంబై

- 15 ఏళ్లలో మహానగరాల్లో ఒకటిగా గుర్తింపు
- భవిష్యత్తులో విశాఖ ప్రత్యేక నగరంగా అభివృద్ధి చెందుతోందన్న సీఎం చంద్రబాబు
- 2028 నాటికి విశాఖలో వేలాది ఐటీ ఉద్యోగాలు వస్తాయని వెల్లడి
- రూ. 1.17 లక్షల కోట్ల భారీ పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం!
- విశాఖను ముంబై తరహాలో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయం
- గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో మారనున్న విశాఖ స్వరూపం
- అమరావతిలో రూ. 212 కోట్లతో రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు
- పెట్టుబడులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఉద్యోగుల డీఏ, భూ కేటాయింపుల అంశాలపై కూడా కేబినెట్‌లో చర్చ



రాష్ట్రంలోని విశాఖపట్నం ముంబై తరహాలో అభివృద్ధి చెందుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. కేబినెట్ సమావేశంలో అజెండా అంశాల తర్వాత మంత్రులతో వివిధ అంశాలపై సీఎం చర్చించారు. ఆమోదం పొందిన సంస్థలు గ్రౌండ్ అయ్యేలా మంత్రులు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు తేల్చిచెప్పారు.అమరావతి సచివాలయంలో నిర్వహించిన కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులతో వివిధ అంశాలపై చర్చించారు. పెట్టుబడులకు ఆమోదంతో పాటు సంస్థలు గ్రౌండ్ అయ్యేలా మంత్రులు బాధ్యత తీసుకోవాలని తేల్చిచెప్పారు. కేబినెట్‌లో ఏపీ సంస్థకు ఆమోదం తెలుపుతున్నామో సంబంధిత శాఖ మంత్రి గ్రౌండ్ అయ్యేలా సమన్వయం చేసుకోవాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఎంతో కష్టపడి రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తెస్తున్నప్పుడు రాజకీయంగాను వాటి ఫలాలు ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని చంద్రబాబు సూచించారు.

**ఐటీ హబ్‌గా విశాఖ :** విశాఖ ముంబై తరహాలో అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు స్పష్టంచేశారు. గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థల రాకతో ఐటీ హబ్?గా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. 2028

- మిగతా 2 లో

# ఆరోగ్యశ్రీపై కుట్ర జరుగుతోంది

- పాత విధానంలోనే కొనసాగించాలి
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం యత్నిస్తోందన్న షర్మిల
- ప్రైవేట్ బీమా ముసుగులో పథకాన్ని నీరుగార్చుతున్నారని విమర్శలు
- నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2700 కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్



రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం భారీ కుట్రకు పాల్పడుతోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రైవేట్ ఆరోగ్య బీమాను ప్రవేశపెట్టడం వెనుక, పేదలకు సంజీవనిలాంటి ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా చంపేసే దురుద్దేశం దాగి ఉందని ఆమె

- మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 11 - 10 - 2025

# సంపాదకీయం

## గాజాలో శాంతివీచిక!




రెండేళ్ల నుంచి అవిచ్ఛిన్నంగా క్షిపణులు, బాంబుల వర్షంతో కంటిమీద కునుకు లేకుండా గడిపిన గాజా ఇకపై గుండెల నిండా ఊపిరి పీల్చుకోనుంది. హమాస్ – ఇజ్రాయెల్ యుద్ధం ఆగిపోయిందనీ, ఇరు పక్షాలూ కాల్పుల విరమణకు అంగీకరించాయనీ, శాంతి ప్రణాళికలో ఇది తొలి దశ అనీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన గమనిస్తే పూర్తిస్థాయి శాంతి స్థాపనకు మరికొంత సమయం పట్టొచ్చని స్పష్టంగానే తెలుస్తోంది. ఇంత హడావిడిగా సంధి కుదిరినట్టు ప్రకటించటం వెనక శుక్రవారం ప్రకటించబోయే నోబెల్ శాంతి బహుమతికి అర్హత సాధించటం కోసమేనని అందరికీ తెలుసు.ట్రంప్ అందుకు అర్హుడని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ సిఫార్సు చేస్తున్నారు. తమ భూభాగంలోకి చొరబడి 2023 అక్టోబర్ 7న 1,100 మంది పౌరులను హతమార్చి, 251 మందిని అపహరించుకుపోయిన హమాస్ దుందుడుకు చర్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ 24 నెలల పాటు గాజాపై నిప్పుల వాన కురిపించింది. ఏ క్షిపణి ఎక్కడ పడుతుందో, ఏ బాంబు ఎవరి ప్రాణం తీస్తుందో తెలియక గాజా వాసులు బిక్కుబిక్కుమంటూ గడిపారు.జనావాస ప్రాంతాలన్న ఇంగిత జ్ఞానం లేకుండా క్షిపణులు ప్రయోగించటం, ఆకాశాన్నంటే అపార్ట్‌మెంట్లు క్షణంలో కూలి శిథిలాల గుట్టగా మారటం ప్రపంచ ప్రజలంతా చూశారు. కనీసం ఇద్దరో ముగ్గురో మరణించని కుటుంబం లేదు. కొన్ని కుటుంబాలైతే పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. మధ్యలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాలు... ఇజ్రాయెల్ ఉల్లంఘనల వల్ల పెద్దగా ఉపశమనం ఇచ్చింది లేదు.దీన్ని యుద్ధం అనడం ఇజ్రాయెల్ సాగించిన నరమేధాన్ని కప్పిపుచ్చే యత్నమే అవుతుంది. బలాబలాల్లో ఎంత వ్యత్యాసం ఉన్నా రెండు దేశాల మధ్య పరస్పరం కొన సాగే ఘర్షణల్ని యుద్ధం అంటారు. ఇక్కడ జరిగిందంతా వేరు. ఇజ్రాయెల్ లోపాయకారీ మద్దతుతో ఎన్నికల ద్వారా అధికారం చేజిక్కించుకుని గాజా ప్రజలపై పెత్తనం సాగిస్తూ, పాలస్తీనా అథారిటీని బేఖాతరు చేస్తూ వచ్చిన హమాస్ ఉన్నట్టుండి ఉగ్రవాద దాడికి పూనుకొంది. ఇజ్రాయెల్ ప్రతీకార దాడుల్లో అధికారిక లెక్కల ప్రకారమే 67,183 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు.మరో 1,69,841 మంది గాయాల పాలయ్యారు. వైద్య సిబ్బంది, పాత్రికేయులన్న విచక్షణ లేకపోగా, చాలా సందర్భాల్లో వారిని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ సైన్యాలు హతమార్చటం ఆధునిక చరిత్రలో కనీవినీ ఎరుగనిది. దాడులు ఆగుతాయంటున్నారు గనుక శిథిలాల తొలగింపు మొదలవుతుంది. అప్పుడు గానీ మృతుల అసలు సంఖ్య ఎంతో తెలియకపోవచ్చు. ఇప్పటికీ ఆచూకీ తెలియనివారు వేలల్లో ఉన్నారు.ఇజ్రాయెల్ ఘాతుకాల వెనక జాత్యహంకారం స్పష్టంగా కనబడుతుండగా, ఆ దుండగాన్ని ధర్మబద్ధంగా వ్యతిరేకించినవారిని యూదులపై వివక్ష ప్రదర్శిస్తున్నవారిగా జమకట్టి వేధించటం, విశ్వవిద్యాలయాల్లోకి పోలీసులు చొరబడి అరెస్టులు చేయటం ట్రంప్ నైజానికి అద్దం పడుతుంది. గాజాలో హమాస్ ఒక్కటే లేదు. పాలస్తీనా విమోచన కోసం పోరాడే సంస్థలు డజను వరకూ ఉన్నాయి. ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా వెనక్కి పోలేదు. గాజాలోనే ఒక హద్దు నిర్ణయించుకుని ఆగింది. ఇప్పుడు కుదిరిన ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఎంతవరకూ గౌరవిస్తుందో తెలియదనీ, ఒప్పందంలోని చాలా క్లాజులు అస్పష్టతతో ఉన్నా కేవలం ట్రంప్ హామీని నమ్మి సమ్మతించామనీ ఆ సంస్థల ప్రతి నిధులు చెబుతున్న తీరు గమనార్హం. ట్రంప్‌కు నోబెల్ వస్తే తప్ప ఈ ఒప్పందం సజావుగా ముందుకు పోదు. రెండో దశ చర్చల్లోనే అసలు అంశాలు ప్రస్తావనకొస్తాయి. అప్పుడు మరణమో, శరణమో పాలస్తీనా సంస్థలు తేల్చుకోక తప్పదు. ట్రంప్‌కు పురస్కారం లభిస్తే గాజా వాసులకు ఉన్నంతలో గౌరవప్రదమైన పరిష్కారం దొరకొచ్చు. రాకపోతే పరిణామాలు వేరుగా ఉండే అవకాశం ఉంది. అయితే నరమేధాన్ని కొనసాగించటం ఇక సాధ్యపడకపోవచ్చు. ఎందుకంటే హమాస్ చెరలోని బందీలంతా విడుదలయ్యారు. అటు ఇజ్రాయెల్ జైళ్లలోని పాలస్తీనా పౌరులు దాదాపు 2,000 మంది విడుదలవుతున్నారు. గాజా విషయంలో ఐక్యరాజ్య సమితిలో అమెరికా, ఇజ్రాయెల్ ఒంటరిగా మిగిలిపోయిన కొన్ని రోజులకే ఆ రెండు దేశాలూ తమకేం పట్టనట్టు ఈ శాంతి ఒప్పందం సాధించటం ఒక వైచిత్రి.

## విశాఖ ఇక మినీ ముంబై

**మొదటిపేజీ తరువాయి** – నాటికి విశాఖలో వేలాది ఐటీ ఉద్యోగాలు వస్తాయని భవిష్యత్తులో విశాఖ ప్రత్యేక నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

**వర్క్ ఫ్రమ్ హోమ్‌లో 4.7లక్షల మంది :** పశ్చిమలో ముంబై ఎలాంటి మహానగరమో తూర్పులో విశాఖ అంతటి మహానగరంగా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. వచ్చే15ఏళ్లలో విశాఖ మహా నగరాల్లో ఒకటిగా గుర్తింపు పొందుతుందని తెలిపారు. వర్క్ ఫ్రమ్ హోమ్ లో భాగంగా ప్రస్తుతం 4.7లక్షల మంది ఉన్నారు. ఈ సంఖ్యను 10లక్షలకు పెంచాలని అభిప్రాయపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడటంతో పాటు రైల్వే జోన్ సాధన వంటి అంశాలు ప్రజల్లోకి తీసుకోవాలని సూచించారు.విశాఖలో 2028 నాటికి వేలాది ఐటీ ఉద్యోగాలు వస్తాయి. భవిష్యత్తులో విశాఖ ప్రత్యేక నగరంగా అభివృద్ధి చెందుతోంది. పశ్చిమలో ముంబై ఎలాంటి మహానగరమో తూర్పులో విశాఖ అంతటి మహానగరంగా అభివృద్ధి చెందుతుంది. వచ్చే15ఏళ్లలో విశాఖ మహా నగరాల్లో ఒకటిగా గుర్తింపు పొందుతుంది. వర్క్ ఫ్రమ్ హోమ్?లో భాగంగా ప్రస్తుతం



4.7 లక్షల మంది ఉన్నారు. ఈ సంఖ్యను 10లక్షలకు పెంచాలి. ఏపీలో 15 నెలల్లో వచ్చిన పెట్టుబడులు గతంలో ఎప్పుడూ రాలేదు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడటంతో పాటు రైల్వే జోన్ సాధన వంటి అంశాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి."

**15నెలల్లో వేగంగా అభివృద్ధి :** గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావటాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. పంచాయతీల పేర్లు మార్పు, స్టాఫ్ పాటర్న్ మార్చాలన్న సీఎం అభిప్రాయాలకు పవన్ మద్దతు తెలిపారు. 15ఏళ్లు తాను ముఖ్యమంత్రిగా పనిచేసినా, గత 15నెలల్లో వేగంగా సాధించినన్ని పెట్టుబడులు గతంలో రాలేదని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**కుల, మతాల మధ్య చిచ్చు :** కేబినెట్ భేటీకి ముందు మంత్రి లోకేశ్?తో మంత్రులు సమావేశమయ్యారు. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైఎస్సార్సీపీ ప్రయత్నిస్తోందని లోకేశ్ మండిపడ్డారు. వైఎస్సార్సీపీ కుట్రలపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులకు లోకేశ్ సూచించారు. వారి కుట్రలను బలంగా తిప్పికొట్టాలన్నారు. చిత్తూరులో అంబేద్కర్ విగ్రహానికి వైఎస్సార్సీపీ నేతలు నిప్పు పెట్టారని తెలిపారు. విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై నెపం వేయాలని చూశారని మండిపడ్డారు. చిత్తూరు ఘటనపై క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లాలని మంత్రి అనితకు లోకేశ్ సూచించారు. నకిలీ మద్యం విషయంలోనూ వైఎస్సార్సీపీ తప్పులు చేసి మనపై రుద్దాలని చూశారని లోకేశ్ తెలిపారు.

## ఏపీలో మరో భారీ అగ్ని ప్రమాదం రూ. 500 కోట్ల ఆస్తి నష్టం

**మొదటిపేజీ తరువాయి** – అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.బీకేటీ సంస్థ వద్ద జీపీఐ కంపెనీ అద్దెకు తీసుకుని ఈ పరిశ్రమను నడిపిస్తోంది. అగ్ని ప్రమాదంతో పెద్దఎత్తున మంటలు రావడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంతో సుమారు రూ.500 కోట్ల మేర ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఘటనాస్థలాన్ని ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పరిశీలించారు.రెండు రోజుల క్రితం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలోని గణపతిగ్రాండ్ ఫైర్‌వర్క్స్? లో జరిగిన పేలుడులో ఎనిమిది మంది మృతి చెందారు. దీపావళి పండుగ కోసం బాణసంచా తయారు చేస్తుండగా ప్రమాదం జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. గణపతిగ్రాండ్ ఫైర్ వర్క్స్‌లో తయారైన బాణసంచాను ఉమ్మడిగోదావరి జిల్లాలకు సరఫరా చేస్తుంటారు. మరికొన్నిరోజుల్లో దీపావళి పండగ ఉండటంతో ఇక్కడ పెద్దఎత్తున తయారైన బాణసంచా నిల్వలు ఉన్నాయి. ఈ సమయంలోనే ఇక్కడ విషాదకర ఘటన చోటు చేసుకుంది.రాయవరంలో భారీ అగ్ని ప్రమాదం: రాయవరంలోని గణపత్రి గ్రాండ్ ఫైర్‌వర్క్స్‌లో మధ్యాహ్నం సమయంలో హఠాత్తుగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతులు పరిశ్రమ యజమాని సత్తిబాబు, పాక అరుణ, చిట్టూరి శ్యామల, కుడుపూడి జ్యోతి, పెంకే శేషారత్నంగా గుర్తించారు. ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా కాకినాడ జీజీహెచ్?లో ముగ్గురికి, ప్రైవేట్? ఆస్పత్రిలో ఒకరికి చికిత్స అందిస్తున్నారు. వారిలో మరో ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. అయితే మంటలు ఈ బాణసంచా కేంద్రంలోకి రావడానికి గల కారణాలు ఇంకా తెలియలేదు. దీనికి షార్ట్?సర్క్యూట్ ఏమైనా కారణమై ఉంటుందా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తం



అవుతున్నాయి. ప్రమాదం వాటిల్లిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. అయితే పేలుడు సమయంలో 40 మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. భారీ పేలుడు ధాటికి కుప్పకూలిన షెడ్డు గోడ గోడ శిథిలాల కింద మరికొందరు కార్మికులు ఉండొచ్చని సమాచారం.

## ఆరోగ్యశ్రీపై కుట్ర జరుగుతోంది

**మొదటిపేజీ తరువాయి** – ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు.దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల కోసం ఆరోగ్యశ్రీని ఒక దైవవరంగా తీసుకొస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు దానిని నిర్వీర్యం చేస్తూ రాక్షసుడిలా వ్యవహరిస్తున్నారని షర్మిల విమర్శించారు. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2,700 కోట్ల బకాయిలు పేరుకుపోవడం వల్లే, ఆయా ఆసుపత్రులు సమ్మెకు దిగాయని, నెల రోజులుగా ఓపీ సేవలు నిలిచిపోయినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఇది ప్రజారోగ్యంపై ప్రభుత్వానికున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు, ఇప్పుడు దానిని కేవలం 10 శాతానికి కుదించి రూ.2.5 లక్షల ప్రైవేట్ బీమాతో సరిపెట్టడం మోసగించడమేనని షర్మిల ఆరోపించారు. "రూ.2.5 లక్షలు దాటితే మళ్లీ ఆరోగ్యశ్రీ కింద ఇస్తామనడంలో ఆంతర్యం ఏమిటి? ప్రైవేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకే ప్రభుత్వ పథకాన్ని బలి



చేస్తున్నారా?" అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ కోసం ఏటా రూ.4 వేల కోట్లు కేటాయించడానికి వెనుకాడే ప్రభుత్వం, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు వేల కోట్లు ఎలా దోచిపెడుతుందని నిలదీశారు.దేశంలో ప్రైవేట్ బీమాను అమలు చేసిన 18 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాలు తిరిగి ప్రభుత్వ ట్రస్ట్ విధానానికే మళ్లాయని షర్మిల గుర్తుచేశారు. ప్రైవేట్ బీమా వల్ల ప్రజలపై భారం తప్ప ప్రయోజనం లేదని ఆ రాష్ట్రాలు గ్రహించాయని తెలిపారు. ఇంతకాలం విజయవంతంగా నడుస్తున్న ట్రస్ట్ విధానాన్ని పక్కనపెట్టి, ప్రైవేట్ బీమాను ఎందుకు తీసుకొస్తున్నారో చంద్రబాబు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ బీమాకు అనుసంధానించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ట్రస్ట్ విధానంలోనే ఆరోగ్యశ్రీని కొనసాగించాలని కోరారు. ఆసుపత్రులకు ఉన్న రూ.2700 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేసి, వైద్య సేవలు పునరుద్ధరింపజేయాలని ఆమె డిమాండ్ చేశారు.దూ

## మరియా కొరీనా మచాడోకు నోబెల్ శాంతి పురస్కారం

**మొదటిపేజీ తరువాయి** – ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి పురస్కారానికి వెనెజులాకు చెందిన మరియా కొరినా మచాడో ఎంపికయ్యారు. ఈ మేరకు స్వీడిష్ అకాడమీ ఓ ప్రకటన చేసింది. ప్రజాస్వామ్య హక్కుల కోసం ప్రజల తరఫున పోరాటం చేసినందుకు ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపింది. వెనెజులా నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య దేశంగా మారేందుకు శాంతియుత పోరాటం చేశారని ప్రశంసించింది. ఈ క్రమంలో మచాడో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని, గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో జీవించాల్సి వచ్చిందని తెలిపింది. వెనెజువెలా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె, శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యం కోసం కృషిచేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని నోబెల్ కమిటీ కొనియాడింది.మరియా ప్రస్తుతం వెనెజులా ప్రతిపక్ష నేతగా ఉన్నారు. 2011 నుంచి 2014 వరకు వెనెజులా జాతీయ అసెంబ్లీ సభ్యురాలిగా ఉన్నారు. 2002లో మరియా రాజకీయ అరంగేట్రం చేశారు. 2012లో వెనెజుల అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి ఆమె ఓటమిపాలయ్యారు. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ కాగా, అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు.నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి ఇప్పటివరకు 105 సార్లు ప్రకటించారు. ఇందులో 111 మంది వ్యక్తులు, 31 సంస్థలు ఇప్పటివరకు నోబెల్? పురస్కారాన్ని



అందుకున్నాయి. గతేడాది హిరోషిమా, నాగసాకిల్లో అణుదాడి నుంచి బయటపడిన బాధితుల పక్షాన పోరాడుతోన్న జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యో సంస్థకు నోబెల్ శాంతి పురస్కారం దక్కింది. ఈ అవార్డు అందుకున్న అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్‌కు చెందిన హక్కుల కార్యకర్త మలాలా యూసఫ్‌జాయ్ నిలువగా, జోసెఫ్ రాట్‌బ్లాట్ 86 ఏళ్ల వయసులో దీనిని అందుకున్నారు.

**నోబెల్ శాంతి బహుమతి విషయంలో ట్రంప్‌నకు తీవ్ర నిరాశ**

అయితే నోబెల్ శాంతి పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. రెండోసారి అధికారం చేపట్టినప్పటిన నాటి నుంచి ట్రంప్ నోబెల్ బహుమతి కోసం తీవ్రంగా ఆరాటపడుతున్నారు. తనకు నోబెల్ ఇవ్వాలని బహిరంగంగానే పలుసార్లు ప్రస్తావించారు ట్రంప్. ఇందుకోసం దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాలతో పాటు అనేక ఘర్షణలు ఆపానంటూ స్వయంగా తనకు తానే ప్రకటించుకున్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధిపతి మునీర్‌తో సహా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహులు ట్రంప్ పేరును నోబెల్ బహుమతికి నామినేట్ చేశారు.మరోవైపు సోమవారం (అక్టోబర్ 6న) వైద్యరంగంలో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రకటన అక్టోబర్ 13 వరకు జరగనుంది. మంగళవారం భౌతికశాస్త్రం, బుధవారం రసాయన శాస్త్రంలో, గురువారం సాహిత్యంలో, శుక్రవారం శాంతి విభాగంలో నోబెల్ గ్రహీతల పేర్లు వెల్లడించారు. చివరగా అక్టోబర్ 13న అర్థశాస్త్రంలో ఈ పురస్కారం అందుకోనున్న వారి పేర్లను ప్రకటించనున్నారు. స్వీడెన్?కు చెందిన దిగ్గజ రసాయన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్?ఫ్రెడ్ నోబెల్ గుర్తుగా డిసెంబర్ 10న గ్రహీతలకు అవార్డులను అందజేస్తారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని నోబెల్ కమిటీ ఇందుకు ఎంపిక చేస్తుంది. నోబెల్ విజేతలకు డిప్లొమా, బంగారం పతకంతో పాటు 11 మిలియన్ స్వీడిష్ క్రోనార్?లు (సుమారు రూ.10.38 కోట్లు) అందజేస్తారు.

## ట్రంప్ కు దక్కని నోబెల్ శాంతి బహుమతి

**మొదటిపేజీ తరువాయి** – 2025 సంవత్సరానికి గాను ప్రకటించిన ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి పురస్కారం తీవ్ర వివాదానికి దారితీసింది. వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోకు ఈ బహుమతిని ప్రకటించడంపై అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఎంపిక ప్రపంచ శాంతి పట్ల నిబద్ధతను కాకుండా, రాజకీయ పక్షపాతాన్ని ప్రతిబింబిస్తోందని ఘాటుగా విమర్శించింది.ఈ విషయంపై వైట్ హౌస్ ప్రతినిధి ఒకరు రాయిటర్స్ వార్తా సంస్థతో మాట్లాడుతూ, "శాంతి కంటే రాజకీయాలకే నోబెల్ కమిటీ పెద్దపీట వేస్తుందని మరోసారి రుజువైంది" అని వ్యాఖ్యానించారు. ఈ ప్రకటనతో నోబెల్ పురస్కారం ఎంపిక ప్రక్రియపై మరోసారి అంతర్జాతీయంగా చర్చ మొదలైంది.ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు నిరంకుశత్వంలోకి జారుకుంటున్న ప్రస్తుత తరుణంలో, వెనిజులాలో ప్రజాస్వామ్య హక్కుల కోసం మరియా మచాడో చేస్తున్న అలుపెరుగని పోరాటానికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు నోబెల్ కమిటీ తెలిపింది. "నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్యానికి శాంతియుత, న్యాయబద్ధమైన మార్పు కోసం ఆమె చేస్తున్న కృషికి ఈ పురస్కారం అందిస్తున్నాం" అని ఓస్లో కేంద్రంగా పనిచేసే నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ పురస్కారం కింద మరియా మచాడోకు 11 మిలియన్ల స్వీడిష్ క్రోనార్ల (సుమారు 1.2 మిలియన్ డాలర్లు) నగదు బహుమతిగా లభించనుంది. ఒకవైపు ప్రజాస్వామ్య పరిరక్షణకు దక్కిన గౌరవంగా కొందరు ప్రశంసిస్తుండగా, మరోవైపు అమెరికా వంటి అగ్రరాజ్యం నుంచి విమర్శలు రావడం గమనార్హం.

## హైదరాబాద్‌లో రూ.1 కోటి విలువైన డ్రగ్స్‌ను పట్టుకున్న పోలీసులు

**మొదటిపేజీ తరువాయి** – 2 కిలోల పాపిస్ట్రా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. ఈ కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేయగా, మరో నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

**డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్ బట్టబయలు**

రాష్ట్రంలో డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగిల్ టీమ్ మరో విజయవంతమైన ఆపరేషన్ నిర్వహించింది. నైజీరియా డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్‌ను ఛేదించింది. డ్రగ్స్ దందాకు సంబంధించిన రూ. 3 కోట్ల హవాలా డబ్బును ముంబైలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.డ్రగ్స్ ముఠాల డబ్బు బదిలీ చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు 25 మందిని అరెస్టు చేశారు. నకిలీ పాస్‌పోర్టులతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు ఈగిల్ టీమ్ గుర్తించింది.

## తెలంగాణలో డీజీపీ ఎదుట లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులు

**మొదటిపేజీ తరువాయి** – అలియాస్ వికాస్, మొగిలి చర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోని మావోయిస్టు పార్టీ నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నట్లు తెలిపారు.ఈ ముగ్గురూ మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ స్థాయి




నాయకులని తెలిపారు. సిద్దిపేట జిల్లాకు చెందిన కుంకటి వెంకటయ్య 1990లో పీడబ్ల్యూడీ ఏర్పాటు చేసిన రైతు కూలీ సభలకు హాజరై, ఆ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లినట్లు చెప్పారు. పీడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరారని, 35 ఏళ్లలో వివిధ హోదాల్లో పనిచేశారని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు జనజీవన స్రవంతిలో కలవాలనుకున్నట్లు డీజీపీ చెప్పారు.హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన వెంకట్రాజు 11 ఏళ్ళ వయస్సులో విప్లవ గీతాలకు ఆకర్షితుడై మావోయిస్టు ఉద్యమంలో చేరాడని డీజీపీ వెల్లడించారు. 1993లో నర్సంపేట దళంలో చేరి, వివిధ హోదాల్లో పని చేసినట్లు చెప్పారు. ఇప్పుడు తన భార్య గంగతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసేందుకు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు చెప్పారు. ఇటీవలి కాలంలో 403 మంది మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు.

## హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మొదటిపేజీ తరువాయి** – దిగువ మధ్య తరగతి వర్గాలను బిల్డర్లు దృష్టిలో పెట్టుకోవాలని భట్టి సూచించారు. భవిష్యత్తులో నగరంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే ఉంటాయని చెప్పారు. ప్రతి సంవత్సరం నగర అభివృద్ధికి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్లో రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**ఫలితాలు కనిపిస్తున్నాయి..**

హైదరాబాద్‌లో రెండు సంవత్సరాల్లో రూ.20 వేల కోట్లు కేటాయించి చేపట్టిన పనుల ఫలితాలు ఇప్పుడే కనిపిస్తున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ పనులు నగర రూపురేఖలను మార్చబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల 39 ట్రీట్‌మెంట్ ప్లాంట్ల పనులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. తాగునీటి అవసరాల కోసం సుమారు రూ.11,927 కోట్లు ఖర్చు



చేస్తున్నట్లు వివరించారు. రూ.13,704 కోట్ల వ్యయంతో మరికొన్ని తాగునీటి, సీవరేజ్ ప్లాంట్ పనులు ప్రతిపాదనలో ఉన్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా సీవరేజ్, తాగునీటి సరఫరా కోసం రూ.25,631 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

**ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లు..**

ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఉచితంగా విద్యను అందించేందుకు ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వం నిర్మిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఇందుకుగాను రూ.11,500 కోట్ల బడ్జెట్ కేటాయించి పాఠశాలల నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు చెప్పారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే బిల్డర్లు పరిమితం కావొద్దని సూచించారు. మధ్యతరగతి దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయాలని పేర్కొన్నారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## అంజన్ కుమార్ యాదవ్ ఇంటికి పొన్నం



**మొదటిపేజీ తరువాయి** – జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో అసంతృప్తికి గురైన పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్‌ను రాష్ట్ర కాంగ్రెస్ నేతలు బుజ్జగించారు. ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ ఆయన నివాసానికి వెళ్లి చర్చలు జరిపారు. టిక్కెట్‌ను నవీన్ యాదవ్‌కు కేటాయించాల్సిన పరిస్థితులను వివరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.పార్టీ తనకు టిక్కెట్ కేటాయించకపోవడంతో మనస్తాపం చెందానని అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన తనను ఇప్పుడు పక్కన పెట్టడం బాధాకరమన్నారు. తాను పార్టీలో చాలా సీనియర్ నాయకుడినని, ఎప్పుడూ ఓడిపోలేదని, కానీ అందరూ కలిసి ఓడగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తనకు టిక్కెట్ ఇస్తే గెలిచేవాడినని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కరోనా సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించానని, ఆ తర్వాత కరోనాతో వెంటిలెటర్‌పై చికిత్స చేయించుకున్నానని గుర్తు చేశారు.కష్టకాలంలో పార్టీ కోసం పనిచేశానని అంజన్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టానని, రెండుసార్లు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశానని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.జూబ్లీహిల్స్‌లో అంజన్ కుమార్ పోటీ చేయాలని చాలామంది భావించారని పొన్నం ప్రభాకర్ అన్నారు. కానీ, అధిష్ఠానం మరొకరికి టిక్కెట్ కేటాయించిందని చెప్పారు. నగరంలో కాంగ్రెస్ పార్టీకి అంజన్ కుమార్ పెద్ద దిక్కుగా ఉన్నారని ఆయన కొనియాడారు. అంజన్ నాయకత్వంలోనే ఎన్నికల్లో పార్టీ ముందుకు వెళుతుందని, జూబ్లీహిల్స్‌లో విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# నరసన్నపేట ఎంపీటీసీ బీజేపీ అభ్యర్థిగా బరిలో బిజెపి మాచిరెడ్డి తిరుపతిరెడ్డి



**తెలంగాణసేన న్యూస్:** రానున్న ఎంపిటిసి ఎన్నికల బరిలో నరసన్నపేట గ్రామంలోని మాచిరెడ్డి రేణుక తిరుపతిరెడ్డి ఎంపిటిసి అభ్యర్థిగా బరిలో ఉండబోతున్నారని మాచిరెడ్డి తిరుపతి అన్నారు మర్కూక్ మండలం నర్సన్నపేట గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు మాచిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశానని మర్కూక్ మండలంలో బీజేపీ బలోపేతం కోసం ఎన్నో కార్యక్రమంలో భాగస్వామ్యుడి ని అయ్యానని పార్టీ అభివృద్ధి కోసం చేసిన పనులు ఎన్నో అక్రమ కేసులు పెట్టినా వెనుతిరగలేదని అన్నారు భారతీయ జనతా పార్టీ యువతకు పెద్దపీట వేస్తుందని యువత రాజకీయాలకు రావాలని చెప్పేసి నాడు ప్రధానమంత్రి కూడా పిలుపునిచ్చినటువంటి ఈ విషయం గుర్తు చేసి కచ్చితంగా పార్టీ బీఫామ్ దక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు.పదవులకు బీఫాములకు ఆశపడి పార్టీలకు వచ్చే వాళ్లకు కాకుండా పార్టీని నమ్ముకుని పార్టీని భుజాల మీద మోస్తున్నటువంటి బీజేపీ కార్యకర్తలకు బీఫామ్ ఇవ్వాలని ఇస్తారని ఆశిస్తూ, నర్సన్నపేట, అంగడి కిష్టాపూర్,గణేష్ పల్లి గ్రామ ఓటర్లను కోరారు

# నూతనంగా నిర్మిస్తున్న సబ్ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన ప్రణవ్..

- వైద్య సేవల విషయంలో ముందుంటాం.
- త్వరలో అందుబాటులోకి హెల్త్ సెంటర్..



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 10 :** పేదలకు అందించే వైద్య విషయంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని,చెల్పూర్ పి.హెచ్.సీ పరిధిలోని సింగాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పరిశీలించారు.పనుల పురోగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.వైద్యరంగ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్దిగా ఉందని,మరిన్ని నిధులు కేటాయించి హుజూరాబాద్ లోని హాస్పిటల్స్ ను అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇల్లందు నుండి నర్సంపేటకు బస్సు సౌకర్యం

ప్రయాణికులు అవకాశాన్ని వినియోగించుకోవాలి

ఇల్లందు & నర్సంపేట డిపో మేనేజర్లు




**కొత్తగూడ తెలంగాణ సేన :** ఇల్లందు డిపో నుండి నర్సంపేట కు రెండు ట్రిప్పుల కొత్త బస్ సర్వీస్ ప్రారంభం ఉదయం 7గం.లకు ఇల్లందు నుండి బయల్దేరుతుంది మళ్ళీ మధ్యాహ్నం 12గం.లకు ఇల్లందు నుండి కొత్తగూడ మీదుగా నర్సంపేట కు బయలుదేరుతుంది. ఈ అవకాశాన్ని ప్రయాణికులు ఏజెన్సీ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఇల్లందు మరియు నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్లు కోరారు ఇల్లందు నుండి కొత్తగూడ మీద నరసంపేట కు నర్సంపేట నుండి ఇల్లందు కు ప్రయాణం చేయాలంటే నానా కష్టాలు ఉండేవి తెలంగాణ ప్రజా ప్రభుత్వం మంత్రులు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ %ఢ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కి బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ కి మరియు ఆర్టీసీ డిపో మేనేజర్ నర్సంపేట ఇల్లందు యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన ఏజెన్సీ ప్రాంత ప్రజలు.

# బాసర ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక






**తెలంగాణ సేన అక్టోబర్ 10 (బాసర) :** నిర్మల్ జిల్లా బాసర మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శు క్రవారం నూతనంగా ఎన్నుకున్నారు. టియు డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్ ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య, సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్ ల ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. కాగా ప్రెస్ క్లబ్ మండల గౌరవ అధ్యక్షులుగా ఎండల సంతోష్ రావు, జిల్లా అధ్యక్షులుగా నర్సూరి భీమ్రావు, ప్రధాన కార్యదర్శిగా అబ్బువార్ గౌతం, కోశాధికారిగా బండారి ఆనంద్, సలహాదారులుగా హనుమంతరావు, నర్సూరి ధర్మారావు లను ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులుగా పింప్లే రామేశ్వర్ .బలగం రాములు, సుధాకర్ రావు, దావు సంతోష్, జాదవ్ సంజీవ్, జాజోళ్ల ప్రకాష్, పసుపుల నాగేష్, బలగం పవన్ కుమార్, లను ఎన్నుకున్నారు. అనంతరం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య, సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ లు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురితం చేయాలని సూచించారు. అనంతరం అమ్మవారి దర్శనాన్ని చేసుకొని, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సోయా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కి వినతి పత్రం



**తెలంగాణ సేన అక్టోబర్ 10 ( ప్రతినిధి బాసర) :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో భారతీయ కిషన్ సంఘం ఆధ్వర్యంలో బాసర మండల తాసిల్దార్ పవన్ చంద్రకు వినతి పత్రం అందజేశారు . సోయకొనుగుల కేంద్రాలు ఏర్పాటు చేయాలని భారతీయ కిషన్ సంఘం అధ్యక్షులు తెలియజేశారు కార్యక్రమంలో బాసర మండల కార్యదర్శి ఆనంద్ బండారి. బాసర మాజీ సర్పంచ్ సతీష్ రావ్. కీర్గుల్ కె మలేగం ముత్యం భగవాన్ . బలిరాం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాల భైరవ స్వామి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్






**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 10 (తెలంగాణ సేన) :** రామారెడ్డి మండలం ఇసన్నపల్లి గ్రామంలోని శ్రీ కాల భైరవ స్వామి వారిని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికారు.. దర్శన అనంతరం విప్ కు ఆలయ అర్చకులు వేదో ఆశీర్వాదం అందజేశారు.

# ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయండి -ప్రణవ్

- వీణవంకలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రణవ్..
- ప్రజలకు మరింత సేవలతో పాటు,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన.
- నియోజకవర్గ వ్యాప్తంగా ఓటుచోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రణవ్.
- గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు.












**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 10 :** ప్రజాస్వామ్య వ్యవస్థకి మూల కారణమైన ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం హరిస్తుందని,దీనిపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్నారని,ఆ పోరాటానికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ముందు వరసలో ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున వీణవంక మండల కేంద్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ వీణవంకలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందని ప్రజలకు మరింత సేవ చేసేందుకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యాలయం ఉపయోగించుకోవాలని సూచించారు.దేశంలో బీజేపీ పార్టీ ఏ విధంగా ఓటు చోరీ చేస్తుందో రాహుల్ గాంధీ వివరించి చెప్పారని,దీనిపై ఎన్నికల సంఘం స్పష్టమైన ఆధారాలు ఇవ్వాలని కోరారు.రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దాంట్లో భాగంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో వీణవంకలో మొదలు పెట్టామని అన్నారు.ఈ మేరకు డిక్లరేషన్ ఫాం పై ప్రణవ్ సంతకం చేసి డీసీసీ కార్యాలయానికి పంపారు.అదే విధంగా బూత్ స్థాయి నుండి గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేసి పంపాలని దీన్ని ఐదు రోజుల్లో పూర్తి చేయాలని కోరారు.ప్రజల్లో ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల నాయకులు పాల్గొన్నారు.

**బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్..ప్రణవ్**

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందని దాని కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఇచ్చామని,బీసీలకు 42 శాతం ఇచ్చే వరకు కృషిచేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీల కోసం కొట్లాడుతుంటే బీజేపీ బిఆర్ఎస్ పార్టీలు లోపాయికార ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతున్నారని వ్యక్తం ఆగ్రహం చేశారు.ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే ఎన్నికలకు వెళ్తామని పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ తెలిపారని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి అని అన్నారు...

**కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..**

వీణవంక మండల పరిధిలోని మల్లన్నపల్లి,ఘన్ముక్ల గ్రామాల నుండి పెద్ద ఎత్తున బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది అని,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# కుమ్రం భీం పోరాట స్ఫూర్తితో ఆదివాసీలు ఉద్యమించాలి

-ఆదివాసీ జాక్ చైర్మన్ పూనేం శ్రీనువాస్ వట్టం ఉపేందర్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులులి





**కొత్తగూడ తెలంగాణ సేన :** :కొత్తగూడ మండల కేంద్రం లో ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొమరం భీం 85 వ వర్ధంతి కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. కరెంట్ ఆఫీస్ నుండి ర్యాలీ గా వచ్చి భీం విగ్రహం వద్ద పూల మాలలు వేసి దొర పటేళ్ల తో ఆదివాసీ జెండా ఎగర వేసి నివాళిలు అర్పించారు. కార్యక్రమం కీ వచ్చిన ఆదివాసీ జాక్ చైర్మన్ పూనేం శ్రీను వాస్, వట్టం ఉపేందర్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వారు మాట్లాడుతూ...ఆదివాసీ హక్కుల కోసం ఆదివాసీ ప్రజల అస్థివం కోసం ఆదివాసీ ప్రజల విముక్తి కోసం ఆదివాసీ 12 గూడాలను ఏకం చేసి నిజాం ప్రభుత్వం నుండి తమ తెగ కు ప్రత్యేక గోండ్ రాజ్యం స్థాపన కోసం రాగల్ జెండా ఎగురా వేసి జల్ జంగిల్ జమిన్ మావ నాటే మావ రాజ్ నినాదం తో నిజాం ప్రభుత్వం తో 1928-1940 వరకు ఆసిఫాబాద్ కేంద్రం గా జోడెన్ ఘడ్ గుట్టలను కేంద్రం గా చేసుకొని పోరాడి ఒక జాతి ద్రోహి ఇచ్చిన సమాచారం మేరకు నిజాం పోలీస్ లు చుట్టూ ముట్టి తుటాల వర్షం లో అమరుడు అయ్యాడు. భీం తో పాటు ఎంతో మంది నీ హత మార్చారు.అశ్వ యుజ శుద్ధ పౌర్ణమి నాడు మరణించిన భీం నీ నాటి నుండి నేటి వరకు ఆదివాసీలు అశ్వ యుజ శుద్ధ పౌర్ణమి లో భీం వర్ధంతి కార్యక్రమలు నిర్వహించుకొని భీం పోరాటాన్ని త్యాగన్ని స్మరించుకుంటూ ఆదివాసీలు ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుంది. భీం పోరాటాన్ని ఆదివాసీలు ఆదర్శం గా తీసుకోవాలని ఆదివాసీ హక్కుల కోసం పోరాడాలి.చట్ట బద్ధత లేని లంబాడిలను తెలిగించే వరకు ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి అని అన్నారు... కార్యక్రమం లో ఆదివాసీ సంఘాల నాయకులు ఈసం సుధాకర్ సిద్దబోయిన సంజీవ రావు, దనసరి రాజేష్, కుంజ నర్సింగ రావు, బొల్లి సుధాకర్, పెండకట్ల లక్ష్మి నర్సు,కల్తీ నరేష్, పూనేం సందీప్ దొర,ఈసం రామ స్వామి, మల్లెల సారయ్య, ఆదివాసీ దొర పటేళ్ళు పూనేం రామస్వామి, వజ్జ లక్ష్మీ నర్సు,ఆదివాసీ ఉద్యోగ సంఘం నాయకులు కల్తీ ఎల్లయ్య, వాసం వీర స్వామి,పెనక ప్రభాకర్, రేగ పాపారావు, ఈసం సమ్మయ్య, బుర్క వెంకటయ్య,పాయం చిన్న చంద్రన్న,గుమ్మడి సమ్మయ్య, వాసం వెంకన్న, వాసం మునేశీదర్,శ్రీశైలం,బంగారి నరేష్, విజయ్ క్రిష్ణ, వెంకన్న, ప్రకాష్, నిశాంత్,తదితరులు పాల్గొని భీం కీ నివాళిలు అర్పించారు.

# బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు విధించిన స్టే కు నిరసనగా నర్సంపేటలో రాస్తారోకో ధర్నా

బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

అగ్రవర్ణాల నాయకుల కుట్రలో భాగమే హైకోర్టు స్టే

రాస్తారోకో ధర్నా చేస్తున్న బీసీ నాయకులను పోలీసులు అరెస్ట్




**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజిస్ట్రేషన్ల పై హైకోర్టు విధించిన స్టే ను నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం వరంగల్ రోడ్ లో ఉన్న నర్సంపేట పట్టణంలోని తెలంగాణ అమరవీరుల జంక్షన్ లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టు బీసీ రిజిస్ట్రేషన్ల పై స్టే విధించడం అగ్ర కులాల నాయకుల కుట్రలో భాగమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అన్ని రాజకీయ పార్టీలతో అసెంబ్లీలో తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపి రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లు అమలు చేసే విధంగా బిల్లును కేంద్రానికి పంపడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం ఆ బిల్లును పార్లమెంటులో చర్చించకుండా నిర్లక్ష్యం చేయడం జరిగిందనిఅన్నారు.

స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల జీవో 9ను రద్దు చేయాలని రెడ్డి జాగృతి నాయకులు హైకోర్టులో పిటిషన్ వేయడంతో 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం బీసీ రిజిస్ట్రేషన్లకు వ్యతిరేక కుట్ర జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులాల వారిగా కులగణన చేపట్టి బీసీల జనాభా 56 శాతానికి పైగా ఉందని చట్టబద్ధంగా తేల్చిన అగ్ర కులాల నాయకుల చొరవతో బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా రెడ్డి జాగృతి పేరుతో ద్రోహులు హైకోర్టు లో పిటిషన్ వేసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్ర కులాల జనాభా 6 శాతం కూడా లేకున్నా ఈడబ్ల్యూఎస్ తో 10 శాతం రిజర్వేషన్లు ఏలా అమలుచేయటం జరుగిందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీసీ నాయకులు పార్టీలకు అతీతంగా పోరాడాలని సూచించారు. అదే విధంగా బీసీ కులాలకు చెందిన వారు పార్టీ జెండాలను పక్కన పెట్టి బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఐకమత్యంతో పోరాటం చేసి రిజర్వేషన్లను సాధించుకోవాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు బీసీల ఓట్లు కావాలంటే బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో మద్దతు తెలపడంతో సరిపోదని బయట కూడా మద్దతు తెలిపితే పార్టీలకు మనగడ ఉంటుందని హెచ్చరించారు. ఇది ఆరంభం మాత్రమే భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసుకుంటూ పెద్ద ఎత్తున ఉద్యమం చేసి 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు ఆయా పార్టీల్లో ఉన్న బీసీ లు పార్టీ జెండాలను పక్కన పెట్టి పోరాడాలని అన్నారు. రాస్తారోకో ధర్నా చేస్తున్న బీసీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ముద్రబోయిన రమేష్ ముదిరాజ్ జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా సహాయ కార్యదర్శి మట్ట రమేష్ యాదవ్, బీసీ జిల్లా నాయకులు డ్యాగం శివాజీ, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శిలు గాండ్ల శ్రీనివాస్, భేతి భాస్కర్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజ్ గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్, ఉపాధ్యక్షుడు చొప్పరి భాస్కర్ ముదిరాజ్, యూత్ మండల అధ్యక్షుడు బండారి ఉదయ్ కిరణ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, కార్యదర్శి చామంతుల రమేష్ ముదిరాజ్, చెన్నారావుపేట టౌన్ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి మహిళా నాయకురాలు వైనాల రజిత, గొర్రె వినయ్ ముదిరాజ్ శ్రీకాంత్, ల్యాగల ప్రవీణ్ కుమార్, సింగనబోయిన నవీన్ లతో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పత్తికి మద్దతు ధర,10000, రూపాయలు చెల్లించాలి..


- సీసీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి
- రైతుల పక్షాన సిపిఎం పార్టీ డిమాండ్



**-బోయినపల్లి, అక్టోబర్ 10 (తెలంగాణ సేన) :** బోయినపల్లి మండలం కేంద్రంలో పత్రికా సమావేశం సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతుల ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పత్తి రైతులకు క్వింటల్ మద్దతు ధర 10 వేల రూపాయలు నిర్ణయించి చెల్లించాలి. అలాగే సిసిఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి. గ్రామాలలో పత్తి వ్యాపారస్తులు తక్కువ ధరకే తీసుకొని రైతులకు తీవ్రంగా నష్టం చేస్తున్నారు. ఈ వానాకాలం సీజన్లో అత్యధిక వర్షపాతం నేపథ్యంలో పత్తి పంట ఎర్రబొమ్మడి రోగం రావడం వల్ల ఈ సీజన్లో రైతులకు దిగుబడి తీవ్రంగా నష్టపోవడం జరిగింది.. కావున కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా స్పందించి మద్దతు ధర 10000 రూపాయలు చెల్లించాలని ఈ సందర్భంగా పత్రిక ముఖంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేయడం జరుగుతుంది..ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు రైతులు నరసయ్య, ఆంజనేయులు, లచ్చయ్య, బొడిగెఅంజయ్య, తదితరులు పాల్గొన్నారు..

# బాసరలో బీఆర్ఎస్ భాకీకార్డుల ఆవిష్కరణ

కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలకు తెలియజేయాలని పిలుపు



**బాసర, అక్టోబర్10 తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో ముధోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తలు డాక్టర్ పడకంటి రమాదేవి, విలాస్ గాదేవార్, కిరణ్ కొమ్రెవార్, లోలం శ్యాంసుందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ భాకీకార్డులను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాసర మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పడకంటి రమాదేవి మాట్లాడుతూ, "సీఎం రేవంత్ రెడ్డి సర్కారు మాయమాటలు చెప్పి అధికారాన్ని కైవసం చేసుకుని 420 హామీలను బుట్ట దాఖలు చేసింది. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అసలైన స్వరూపాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు తెలియజేయాలి," అని అన్నారు. ఆమెతో పాటు ఇతర నాయకులు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చావుదెబ్బ కొట్టి, ముధోల్ నియోజకవర్గం అంతటా బీఆర్ఎస్ గులాబి జెండా ఎగరేలా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 11 - 10 - 2025

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం



**సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 10:- (తెలంగాణ సేన) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని సర్వేల్ గ్రామంలోని 3వ అంగన్వాడీ సెంటర్ లో సందర్భంగా 3 సంవత్సరాలు పూర్తి అయినా పిల్లలకీ అక్షరాభ్యాసం అన్నప్రసరణ చేయించడం జరిగింది. అతిథులుగా అంగన్వాడీ సూపర్వైజర్ నిర్మల, సర్వేల్ గ్రామపంచాయతీ సెక్రటరీ కె. చంద్రశేఖర్ అధ్వర్యంలో సామూహిక అక్షరభ్యసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులకు జాతీయ విద్య విధానం గురించి వివరించడం మరియు ప్రతి రోజు పిల్లలు చేసే కార్యక్రమాల గురించి చెప్పడం, ప్రవేట్ స్కూల్స్ కి దీటుగా అంగన్వాడీ సెంటర్ లు ఉన్నాయి అని తల్లులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఆయా, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీ, బాలింతలు తదితరులు ఉన్నారు.

## ముమ్వా విజయబాబు కుమార్తె ఎంబిబిఎస్ పూర్తి



**తెలంగాణ సేన సత్తుపల్లి :** టీజీఐడీసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు పుత్రిక మువ్వా ఆశ్రేష ఎంబీబీఎస్ కంప్లీట్ అయిన సందర్భం గా గ్రాడ్యుయేషన్ డే లో కుటుంభం సమేతం గా పాల్గొనడం జరిగినదిలి ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో ఉండాలని చదువుతోపాటు మంచి క్రమశిక్షణ తో ఉంటూ దేశ ప్రగతికి వెలుగులా ఉండాలని తెలంగాణ రాష్ట్ర విద్యార్థినులకు ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఎమ్మెల్యే రాగమయి దయానంద్ @ హైదరాబాద్ గాజులరామారం



**తెలంగాణ సేన సత్తుపల్లి :** హైదరాబాదు గాజులరామారం డివిజన్లో ఓటు చోర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఓటుచోరీ సంతకం ప్రచారం కార్యక్రమం ప్రారంభించన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

1) మా ఓట్లు దొంగతనాన్ని ఆపండి అంటూ ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం మరియు గాజుల రామారం డివిజన్ తరఫున భారత ఎన్నికల కమిషన్ కు వినతి పత్రాలు కార్యక్రమం చేపట్టి, పత్రం పై సంతకం చేసిన.....ఎమ్మెల్యే రాగమయి దయానంద్

2) భారత దేశ పౌరులమైన ఓటరు జాబితా తారుమారు మరియు హక్కును రద్దు చెయ్యాలి అని డిమాండ్ చేసిన....డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

3) హైదరాబాద్ గాజులరామారం లోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో vote-chori సంతకాలు ప్రజల నుండి సేకరించి టీపీసీసీ ద్వారా ఎన్నికల కమిషన్ కు అందించి మా పోరాటం సాగిస్తాము అని తెలియజేసిన.... ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

గ్రూప్ 1 లో డీఎస్పీ ఉద్యోగం సాధించిన గోలి శ్రీనివాస రెడ్డి కూతురు గోలి హిమ వర్షిణి ని సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సత్కరించి భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన స్థానానికి ఎదగాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కూన శ్రీనివాస్ గౌడ్ (ఛైర్మన్ కృష్ణ మహాలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ )మరియు చౌదరి బుచ్చిరెడ్డి నరేష్ గౌడ్ 22 డివిజన్ అధ్యక్షులు నిజాంపేట మున్సిపాలిటీ వర్గాని వాసు మరియు సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు సుబ్బారెడ్డి నర్సారెడ్డి, బండి సత్యనారాయణ రెడ్డి , తిరుమల్ రెడ్డి , మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి



**తానూర్:అక్టోబర్ 10:తెలంగాణ సేన న్యూస్ :** తానూర్ :మండలం లోని బోల్సా గ్రామానికి చెందిన బక్కేళ్ళ సాయన్న అనారోగ్య కారణంగా స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు గారు వారి యొక్క కుటుంబ సభ్యులు పరామర్శించటం జరిగింది. మాజీ శాసనసభ్యులు గారి వెంట మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న, మాజీ జడ్పీటీసీ ఉత్తం భలే రావు మాజీ సర్పంచ్ నందగావ్ , మాజీ సర్పంచ్ బాలాజీ బెంబెర్,పోశెట్టి ,నాగన్న , లక్ష్మణ్ షేక్ అబ్దుల్ ఘని, సాహెబ్ రావు, గైక్వాడ్ సాయినాథ్ ఝరి తదీ తరులు ఉన్నారు

## వేములవాడ లడ్డూ ఘటనపై మంత్రి కొండా సురేఖ ఆరా.....




**వేములవాడ,అక్టోబర్ 10 (తెలంగాణ సేన) :** వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో లడ్డూలపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆరా తీశారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు అందించాలని ఆలయ అధికారులను ఆమె ఆదేశించారు.ఆలయ ఈఓ రమాదేవి మంత్రి సూచనల మేరకు ఘటనకు సంబంధించిన సమగ్ర నివేదికను సమర్పించారు.ఎక్కడా ఎటువంటి లోపం జరగలేదని ఈఓ వెల్లడించారు.అయినప్పటికీ భక్తుల మనోభావాలను గౌరవించే క్రమంలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా,ఆలయ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించారు.

# రూ.8,600 ఎరవేసి రూ.7.88 కోట్లు కొట్టేశారు!

### ప్రెట్టుబడుల పేరుతో వాట్సప్?లో లింకులు

### - ట్రేడింగ్?లో పెట్టుబడి పెట్టి అధిక లాభాలు పొందవచ్చని ఎర

### - తొలుత రూ.8,600 ఉపసంహరించగలగడంతో విడతలుగా రూ.7.88 కోట్లు చెల్లించి మోసపోయిన వ్యాపారి



**తెలంగాణసేన న్యూస్:** రాష్ట్రంలో రోజు రోజుకూ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. బెట్టింగ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్‌లు, ట్రేడింగ్‌లు అంటూ నేరగాళ్లు వలలు విసురుతున్నారు. ఇదే తరహాలో హైదరాబాద్?లోని ఓ నగర వ్యాపారికి ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెట్టండి అధిక లాభాలు పొందండి అంటూ వాట్సప్?లో మెసేజ్ వచ్చింది. గుర్తు తెలియని వ్యక్తులు పంపిన ఆ వాట్సప్ లింక్‌లను క్లిక్ చేసి వారు వేసిన పన్నాగంలో పడి ఆ వ్యాపారి భారీగా మోసపోయారు. సైబర్ నేరస్థులు ఆన్‌లైన్‌లోనే పెట్టుబడులు పెట్టించి అతని నుంచి రూ.7.88 కోట్లు నగదును కాజేశారు. వివరాల్లోకి వెళితే

పెట్టుబడులంటూ వాట్సప్‌లో లింక్‌లు : టీజీసీఎస్‌బీ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, కేపీహెచ్‌బీ భగత్‌సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన వ్యాపారి (55) వాట్సప్ నంబర్?కు జులై 25న సత్యనారాయణ, వైశాలి అనే ఇద్దరి నంబర్ల నుంచి వాట్సప్?లో పెట్టుబడులంటూ లింక్?లు వచ్చాయి. 'ఫినాల్టో ఇండస్' పేరుతో ఉన్న ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫాంలో స్టాక్ ట్రేడింగ్ పెట్టుబడులు పెడితే పెద్దమొత్తంలో లాభాలు పొందవచ్చని అతనికి ఆశ చూపారు. ఇండియా, యూకే దేశాల్లో ఆ సంస్థ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు నమ్మించారు. ఆ కంపెనీ వెబ్‌సైట్?ను పరిశీలించాలని అతనిని ఒత్తిడి చేశారు.

రూ.11 కోట్లు జమ అయినట్లు చూపించి : ఈ క్రమంలో వారిద్దరు సూచించిన ఫోన్?పే నంబరుకు ఆయన అదేరోజు రూ.45 వేలను పంపించారు. ఆ పెట్టుబడికి 15% లాభం వచ్చినట్లు ఆయన పేరిట ఉన్న వర్చువల్ ఖాతాలో చూపిస్తుండటంతో డబ్బును తిరిగి తీసుకునేందుకు ప్రయత్నం చేశారు. కాగా తొలుత రూ.8,600 ఉపసంహరించగలగడంతో వ్యాపారికి వారిపై నమ్మకం కలిగింది. దీంతో 65 రోజుల వ్యవధిలో అతని మూడు బ్యాంకు ఖాతాల నుంచి 41 విడతలుగా రూ.7.88 కోట్లను ఆన్‌లైన్‌లో చెల్లిస్తూ పోయారు. ఆయన పెట్టుబడికి లాభంతో కలిపి రూ.11 కోట్ల మేర జమ అయినట్లు వర్చువల్?గా అతని ఖాతాలో చూపించింది.

క్యాపిటల్ గెయిన్ టాక్స్ 30% చెల్లిస్తేనే : ఆ డబ్బును తీసుకోవడానికి ఆ వ్యాపారి ప్రయత్నించారు. కాగా క్యాపిటల్ గెయిన్ టాక్స్ కింద 30% నగదును చెల్లిస్తే తప్ప ఉపసంహరించడం కుదరదని ఆగంతుకులు స్పష్టం చేశారు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు ఈ నెల 5న నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. బుధవారం టీజీసీఎస్‌బీ పోలీసులు కేసు నమోదు చేశారు.

దేశవ్యాప్తంగా మ్యూల్ ఖాతాలకు మళ్లింపు : వ్యాపారి నుంచి కాజేసిన సొమ్మును దేశవ్యాప్తంగా పలు మ్యూల్ ఖాతాలకు మళ్లించినట్లు టీజీసీఎస్ ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తెలంగాణలోని సిద్దిపేటతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి, పిఠాపురం, టేకిశెట్టిపాలెంలలోని బ్యాంకు ఖాతాలకు ఆ సొమ్ము వెళ్లింది. అలాగే గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్, ఉత్తరాఖండ్, కేరళ తదితర ప్రాంతాల్లోని బ్యాంకు ఖాతాలకు కూడా మళ్లినట్లు వెల్లడైంది. ఇవన్నీ మ్యూల్ ఖాతాలుగా భావించి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ కు వినతి....



**వేములవాడ,అక్టోబర్ 10 (తెలంగాణ సేన) :** ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ కు శుక్రవారం రోజున కార్మిక సమస్యలపై లేఖ సమర్పించారు.ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, కార్మికులకు ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే ప్రభుత్వ ఐడి కార్డులు అందజేయాలని,వారంలో ఒక రోజు పూర్తి సెలవు దినం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రతి కార్మికుడికి రూ.25 లక్షల ప్రమాద భీమా ఇవ్వాలని,మున్సిపల్ వాహనాలన్నింటికీ ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు.ఈ నెల 17వ తేదీన నిర్వహించబోయే మున్సిపల్ కార్మికుల జిల్లా మహాసభ విజయవంతం కావడానికి కార్మికులకు అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి పందుల మల్లేశం,కిషన్, చంద్రయ్య, అంజయ్య,రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు సముచిత న్యాయం కల్పించాలి

### -కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రావుల శ్రీనివాస్



**ముధోల్,10అక్టోబర్(తెలంగాణ సేన న్యూస్) :** స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు సముచిత న్యాయం రాష్ట్ర ప్రభుత్వం కల్పించేందుకు సిద్ధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రావుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన జీవో 9 పై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్టేను విధించిందన్నా రు. దీంతో బిసి సమాజం తీవ్ర ఆందోళనకు గురైందని, స్థానిక జడ్పిటిసి ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల కోసం అభ్యర్థులు ఒక్కసారిగా నిరాశకు గురయ్యారు. హైకోర్టు స్టే విధించడంతో బిసి సమాజ ఆశలపైన నీళ్లు చెల్లిందన్నారు. గవర్నర్, రాష్ట్రపతి బిసి రిజర్వేషన్ పై ఆమోదం ఇవ్వకపోవడం బీసీల ఆత్మ అభిమానం దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే బీసీ వర్గాలే ప్రజాస్వామ్యానికి బలమైన ఆధారమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతి లు బీసీల కు జీవో 9 షెడ్యూల్ బిల్లును వెంటనే ఆమోదించి రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని కోరారు. బిసి రిజర్వేషన్ పై బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు, బీసీ వర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఈ అంశంపై గళం విప్పాలని బిసి వర్గాలకున్యాయం చేయాలని కేంద్రానికి బలంగా డిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు.

# ఇలా చేస్తే మీ ఆధార్ సేఫ్ - వర్చువల్ ఐడీతో మరింత గోప్యంగా సమాచారం

### గతంలో ఆధార్ సమాచారంతో అనేకమంది ఖాతాల నుంచి నగదు మాయం

### - ఇలా జరగకుండా అందుబాటులో వర్చువల్ ఐడీ - ఆధార్ లాక్ చేసే సౌకర్యం

### - ఆధార్ హిస్టరీ తెలుసుకునే వెసులుబాటు




మన ప్రాథమిక ఐడీ ఆధార్. అందులోని వివరాలు అంగడి సరకుగా మారితే చాలా ముప్పు ఉంటుంది. గతంలో రిజిస్ట్రేషన్? శాఖ వెబ్?సైట్ నుంచి బయటికి వచ్చిన ఆధార్ సమాచారంతో అనేకమంది ఖాతాల నుంచి రూ.లక్షలు మాయమయ్యాయి. ఇలా జరగకుండా చూడ్డానికి ఉడాయ్ వర్చువల్ ఐడీ, ఆధార్ లాక్, హిస్టరీ వంటి సేవలను అందుబాటులో ఉంచింది. మరి మన సమాచార భద్రతను సరిచూసుకుందామా?

**ఆధార్ వర్చువల్ ఐడీని ఎలా పొందాలి :**

వర్చువల్ ఐడీ (వీఐడీ) ద్వారా వ్యక్తిగత సమాచారం మరింత గోప్యంగా ఉంటుంది.

అధికారిక పోర్టల్‌కి వెళ్లి ఆధార్ సర్వీసుల్లో వర్చువల్ ఐడీ (వీఐడీ) జనరేట్?పై క్లిక్ చేయాలి.

అనంతరం ఆధార్ కార్డు నంబరు, క్యాప్చా నంబరును నమోదు చేయాలి.

తరువాత లింక్ అయిన ఫోన్ నంబరుకు వచ్చిన ఓటీపీని నమోదు చేస్తే వర్చువల్ ఐడీ కనిపిస్తుంది.

మెసేజ్ ద్వారా కూడా ఈ ఐడీని పొందవచ్చు.

ఆధార్‌కు లింక్ అయిన ఫోన్ నంబరులో ఆర్‌వీఐడీ స్పేస్ ఆధార్‌లోని చివరి నాలుగు నంబర్లను టైప్ చేసి 1947కు మెసేజ్ పంపించాలి. ఇలా చేస్తే వర్చువల్ ఐడీ నంబర్ మెసేజ్ ద్వారానే వస్తుంది.

ప్రతి పనికీ ఆధార్ నంబరును కాకుండా వర్చువల్ ఐడీని వినియోగించుకోవచ్చు.

బ్యాంకు అకౌంట్ తెరవడానికి, ప్రభుత్వ సర్వీసులకు దరఖాస్తు చేయడానికి, ఈ కేవైసీ వంటి తదితరాలకు దీనిని ఉపయోగించవచ్చు.

లాక్ చేసే అవకాశం :

ముందు మై ఆధార్ పోర్టల్‌కు వెళ్లాలి. అందులో ఆధార్ సర్వీసెస్‌పై క్లిక్ చేయాలి.

దానికింద ఆధార్ లాక్, అన్‌లాక్ అని కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి తదుపరిపై క్లిక్ చేయాలి.

తరువాత ఆధాక్ వర్చువల్ ఐడీ (వీఐడీ), పూర్తి పేరు, పిన్‌కోడ్, క్యాప్చాను నమోదు చేయాలి.

తరువాత వచ్చిన ఓటీపీని నమోదు చేస్తే మీ ఆధార్ బయోమెట్రిక్ లాక్ అవుతుంది.

ఇదే తరహాలో అన్‌లాక్ చేసుకోవచ్చు.

ఎక్కడ వినియోగించామో తెలుసుకోండిలా :

ఆధార్‌ను ఎక్కడెక్కడ ఉపయోగించామో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దీనికోసం ఉడాయ్ పోర్టల్‌కు వెళ్లాలి.

పైన ఎడమవైపు ఉన్న మై ఆధార్ ఆప్షన్‌లో కనిపించే ఆధార్ సర్వీసెస్‌పై క్లిక్ చేయాలి.

ఆధార్ అథంటికేషన్ హిస్టరీ అనే ఆప్షన్ ఎంచుకోగానే కొత్త పేజీ ఓపెన్ అవుతుంది.

అందులో లాగిన్‌పై క్లిక్ చేసి ఆధార్ నంబరు, క్యాప్చా, ఓటీపీని ఎంటర్ చేసి లాగిన్ అవ్వాలి.

తరవాత కనిపించే స్క్రీన్లో ఆథంటికేషన్ హిస్టరీపై క్లిక్ చేయాలి.

అక్కడ ఆల్‌ను, తేదీని ఎంచుకుంటే ఆధార్‌కు లింక్ చేసిన ఓటీపీ, బయోమెట్రిక్, డెమోగ్రాఫిక్ ద్వారా మీ కార్డును ఆరు నెలలుగా ఎక్కడెక్కడ వినియోగించారనే విషయం కనిపిస్తుంది.

**ఇలా ఫిర్యాదు చేయవచ్చు :**

మీకు తెలియకుండా ఆధార్‌ను ఎక్కడైనా వినియోగించారని అనిపిస్తే వెంటనే 1947కి కాల్ చేసి కంప్లెయింట్ చేయవచ్చు.

help@uidai.gov.in కి మెయిల్ ద్వారా లేదా ఉడాయ్ వెబ్?సైట్‌లో నేరుగా ఫిర్యాదు చేయవచ్చు.

ఇకపై ఈ ఘటనలు జరగకుండా ఉండాలంటే మీ ఆధార్ కార్డును బయోమెట్రిక్ లాక్ చేయడం ఉత్తమం.

దీంతో మీ ప్రమేయం లేకుండా బయోమెట్రిక్?ని వినియోగించడానికి వీలుండదు.

**వేలిముద్ర పడటంలేదా :**

వేలిముద్రలు లేని వారికి, వైకల్యం ఉన్న వ్యక్తులకు తమ ఐరిస్ స్కాన్లను మాత్రమే అందించడం ద్వారా ఆధార్ కార్డు లభ్యమవుతుంది.

కొందరు వృద్ధులు, కాయకష్టం చేసేవారి వేలి ముద్రల గీతలు చెరిగిపోతుంటాయి.

దానికోసం దగ్గరలోని ఆధార్ కేంద్రానికి వెళ్ల బయోమెట్రిక్ మినహాయింపు నమోదు మార్గదర్శకాల కింద పేరు, జండర్, చిరునామా, పుట్టిన తేదీ వివరాలను సమర్పించాలి. దీని తరువాత ఆధార్ ఎన్?రోల్?మెంట్ సెంటర్ సూపర్?వైజర్ ధ్రువీకరిస్తే సరిపోతుంది.

అప్పటికీ కాకపోతే దగ్గరలోని ప్రాంతీయ కార్యాలయానికి వెళ్తే సరిపోతుంది.

అక్కడ ఆధికారులు వేలిముద్రలను పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపిస్తారు.

## భక్తిశ్రద్ధలతో బొడ్రాయి అమ్మవారి ప్రతిష్ఠాపన మహోత్సవ నిర్వహణలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్



**తెలంగాణ సేన న్యూస్ :** దుబ్బాక నియోజకవర్గం లో ప్రధాన గ్రామదేవత అయిన శ్రీశ్రీశ్రీ బొడ్రాయి (నాభిశిల భూలక్ష్మి) అమ్మవారి ప్రతిష్ఠాపన మహోత్సవం ఈ రోజు ఘనంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. పునఃప్రతిష్ఠా సందర్భంగా శాస్త్రోక్తంగా పలు పూజలు, హోమాలు, ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. వేడుకలలో ముఖ్య ఆకర్షణగా, సద్గురు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు స్వయంగా హాజరై యంత్రస్పర్శన, జపోధన వంటి పవిత్ర కర్మలను నిర్వహించి భక్తులకు అనుగ్రహమిచ్చారు. స్వామివారి ఆధ్యాత్మిక ప్రవచనం శ్రోతలను పరవశింపజేసింది. ఈ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకయ్య , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ హాజరై స్వామివారి అనుగ్రహ భాషణాన్ని వినిపించారు. గ్రామస్థులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరైనారు ..ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున భక్తులు హాజరై, ఆలయ పరిసరాలను భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం..

### అంగన్వాడీ కేంద్రాం లో అక్షరాభ్యాసం..

### అంగన్వాడి టీచర్ శ్రీలత.



**డోర్నకల్,తెలంగాణ సేన ప్రతినిధి:-** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఓసి అంగన్వాడీ కేంద్రాం లో అంగన్వాడీ టీచర్ శ్రీలత అధ్వర్యంలో ఉప్పల రమేష్ -కవిత దంపతుల కుమారుడైనా ఉప్పల కౌషిక్ కు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ శ్రీలత ఘనంగా నిర్వహించారు,అనంతరం వారు మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటుగా, అంగన్వాడీ కేంద్రంలలో నాణ్యమైన విద్యను నేర్పుతూ,అట పాటలతో కుదుకున్నా అమ్మ ఒడి లాంటిది అంగన్వాడి బడి అని అన్నారు.పిల్లల వయసు కు తగిన బరువు,ఎత్తు ఉంటున్నారా,లేకుంటే వారికి ఏవిధమైన ఆహారం ఇవ్వాలనేది వారి తల్లిదండ్రులకు సూచించడం జరుగుతుందన్నారు,గర్భిణీ స్త్రీలు,బాలింతలు పాలు,గుడ్లు, పప్పు, ఆకుకూరలతో పాటు, చిరుధాన్యాలు రాగులు, సజ్జలు,కొర్రలు,తదితర వాటిని ఎక్కువగా తీసుకోవాలని సూచించారు, సరైన పౌష్టికాహారం తిసుకుంటేనే పిల్లలకు పాలు సరిగా అంది ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో చంటి పిల్లల తల్లులు, బాలింతలు,గర్భిణీ స్త్రీలు, ఆయా తదితరులు ఉన్నారు.

# ఏఐతో మాయ - సీఎం చంద్రబాబు పేరిట వీడియో కాల్స్

**టీడీపీ నేతలకు బురిడీ**

**ఏఐని ఉపయోగించి సీఎం చంద్రబాబు, మాజీ మంత్రి దేవినేని ఉమా పేరుతో తెలంగాణ టీడీపీ నేతలను మోసగించిన గుర్తుతెలియని వ్యక్తి**

**ఆలస్యంగా వెలుగులోకి**



ఏఐను ఉపయోగించి స్వయంగా సీఎం చంద్రబాబు, మాజీ మంత్రి దేవినేని ఉమా వీడియో కాల్ చేసినట్లుగా తెలంగాణ టీడీపీ నేతలను గుర్తు తెలియని వ్యక్తి మోసం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని, స్థానిక ఎన్నికల్లో టిక్కెట్లు, బీ.ఫామ్‌లు ఇచ్చేందుకు విజయవాడ రమ్మని ఆ వ్యక్తి బురిడీ కొట్టించాడు. నిజమే అని నమ్మి బెజవాడ వచ్చి హెూటల్‌లో దిగిన తర్వాత మోసపోయామని వారికి ఆలస్యంగా అర్థమైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానంతో టీడీపీ నేతల పేర్లతో బురిడీ కొట్టిస్తున్నారు. గత నెల 30న తెలంగాణలోని ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన కొందరు టీడీపీ నేతలకు ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. తాను మాజీ మంత్రి దేవినేని ఉమా పీఏని అని పరిచయం చేసుకున్నాడు. సార్ వీడియో కాల్ చేస్తారని చెప్పాడు. కొద్దిసేపటికే ఉమా మహేశ్వరరావులా వీడియో కాల్ చేసి మాట్లాడారు. తొలత యోగక్షేమాలు అడిగాడు. ఆతర్వాత తెలంగాణలో టీడీపీని బలోపేతం చేయాల్సి ఉందని, పార్టీ కార్యకర్తల పిల్లల చదువుల నిమిత్తం సహాయం చేయాలని వారికి సూచించాడు. మీరే చొరవ చూపించి సాయం చేస్తే బాగుంటుందని కొన్ని ఫోన్ నెంబర్లు పెట్టి వాటికి ఫోన్‌పే ద్వారా నగదు పంపాలని సూచించాడు. వారు నిజమే అని నమ్మి 3 నెంబర్లకు రూ.35 వేలు చెల్లించారు. ఆ స్క్రీన్‌షాట్‌లను తిరిగి ఆ వ్యక్తికి పంపించారు.పార్టీ బీ.ఫామ్ ఇప్పిస్తానని: అలానే తెలంగాణలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైందని పార్టీ బీ.ఫామ్ ఇప్పిస్తానని ఆ వ్యక్తి టీడీపీ నేతలకు ఈనెల 7వ తేదీన మళ్లీ దేవినేని పేరుతో మళ్లీ వీడియో కాల్ చేశాడు. అంతటితో ఆగకుండా మీతో చంద్రబాబు కూడా మాట్లాడతారని నమ్మించాడు. కొద్ది సేపటికి ఓ వీడియో కాల్ వచ్చింది. అందులో సీఎం చంద్రబాబును పోలినట్లుగా ఉన్న వ్యక్తి మాట్లాడాడు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేద్దామని, అందరూ కష్టపడి పనిచేయాలని సూచించాడు. నిజంగా సీఎం చంద్రబాబు మాట్లాడారని సత్తుపల్లి టీడీపీ నేతలు నమ్మారు. తర్వాత అమరావతి వస్తే సీఎం చంద్రబాబు వద్దకు తీసుకువెళ్లి పార్టీ బీఫామ్‌లు ఇప్పిస్తానని వారితో దేవినేని ఉమాలానే వీడియో కాల్‌లో మాట్లాడారు.దీంతో సత్తుపల్లికి చెందిన 18 మంది టీడీపీ నాయకులు విజయవాడకు వచ్చారు. మళ్లీ దేవినేని ఉమా పేరుతో మళ్లీ వీడియో కాల్ చేసి అమరావతి వస్తే చంద్రబాబు కలిపిస్తానని నమ్మించాడు. విజయవాడ బందరు రోడ్డులోని ఓ హెూటల్‌లో దిగమని సలహా కూడా ఇచ్చాడు. అంతే కాకుండా ఆ హెూటల్ వారికి కూడా ఫోన్ చేసి తమ పార్టీకి చెందిన నేతలు వస్తున్నారని, వారికి కావాల్సిన భోజన సదుపాయాలు చూడాలని, తానే బిల్లు చెల్లిస్తానని చెప్పాడు. హెూటల్ వారు కూడా నిజమే అని నమ్మారు. సత్తుపల్లి నుంచి టీడీపీ నేతలు 18 మంది విజయవాడ చేరుకుని, ఆ హెూటల్‌లో దిగారు. అందరూ భోజనాలు చేశారు. బిల్లు రూ.26 వేలు అయింది. దేవినేని ఉమా కోసం సాయంత్రం వరకు ఎదురుచూశారు.

**పోతుందని భయంతో:** ఆ తర్వాత మరోసారి ఆ వ్యక్తి వీడియో కాల్ చేసి చంద్రబాబు వద్దకు కేవలం 8 మందికి మాత్రమే అనుమతి ఉందని, ఒక్కొక్కరు రూ. 10 వేలు చొప్పున ఇవ్వాలనడంతో నేతలకు అనుమానం వచ్చింది. ఈలోపు హెూటల్ సిబ్బంది వచ్చి బిల్లు కట్టాలని ఒత్తిడి చేశారు. తమకు సంబంధం లేదని, చెల్లించమని నేతలు అన్నారు. దీనిపై ఇరువర్గాలు గొడవపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు వచ్చి విషయం ఆరా తీశారు. వెంటనే దేవినేనికి ఫోన్ చేసి మాట్లాడారు.తాను ఎవరికీ వీడియో కాల్ చేయలేదని, ఏలూరు జిల్లాకు చెందిన భార్గవ్ అనే వ్యక్తి ఇలాంటి మోసాలు చేస్తున్నట్లు తనకు ఇటీవల సమాచారం అందిందని మాజీ మంత్రి దేవినేని పోలీసులతో చెప్పారు. దీనిపై ఫిర్యాదు ఇవ్వాలని పోలీసులు తెలంగాణ నేతలకు సూచించారు. అయితే తమ పరువు పోతుందని భావించి ఫిర్యాదు చేయలేదు. హెూటల్ బిల్లులో సగం మాత్రమే వారు చెల్లించేలా పోలీసులు సర్దుబాటు చేసి పంపించారు.

# సీఎంగా చంద్రబాబు 15 ఏళ్ల ప్రస్థానం

**దక్షిణాదిలో అరుదైన రికార్డు!**

**దక్షిణాదిలో ఈ ఘనత సాధించిన మూడో రాజకీయ నేతగా గుర్తింపు**

**ఉమ్మడి ఏపీ, నవ్యాంధ్ర సీఎంగా సుదీర్ఘకాలం పనిచేసిన రికార్డు**

**సంక్షోభాలను ఎదుర్కొని, సంస్కరణలతో పాలన సాగించిన నేతగా పేరు**

**హైదరాబాద్ ఐటీ అభివృద్ధి, విద్యుత్ సంస్కరణల్లో కీలక పాత్ర**

**సాధారణ కుటుంబం నుంచి వచ్చి అరుదైన రాజకీయ మైలురాయి**



తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితంలో మరో చారిత్రక మైలురాయిని అధిగమించారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చి, ముఖ్యమంత్రిగా నేటితో (అక్టోబరు 10) 15 సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రులుగా పనిచేసిన నేతల జాబితాలో దక్షిణాది నుంచి ఈ ఘనత సాధించిన మూడో వ్యక్తిగా ఆయన నిలిచారు. ఇంతకుముందు తమిళనాడు మాజీ సీఎం కరుణానిధి, పుదుచ్చేరి సీఎం ఎన్.రంగస్వామి మాత్రమే ఈ రికార్డును అందుకున్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనత కూడా చంద్రబాబు పేరు మీదే ఉంది. ఆయన ఉమ్మడి రాష్ట్రానికి 8 సంవత్సరాల 255 రోజులు సీఎంగా సేవలు అందించారు. ఇక, నవ్యాంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఇప్పటివరకు 6 సంవత్సరాల 110 రోజులు పూర్తి చేసుకున్నారు. మొత్తంగా 15 ఏళ్ల పాటు సీఎం పదవిలో కొనసాగి, ఎంజీ రామచంద్రన్, జయలలిత, ఈకే నయనార్ వంటి ప్రముఖ నేతలను సైతం అధిగమించారు.

**సంస్కరణలు, సంక్షోభాల ప్రస్థానం**

ఎదురైన రాజకీయ సంక్షోభాలను తట్టుకుని నిలబడటం, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సంస్కరణలు చేపట్టడం చంద్రబాబు రాజకీయ ప్రస్థానంలో కీలక ఘట్టాలు. 1995 సెప్టెంబరు 1న పార్టీలో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల్లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన పాలనలో చేపట్టిన అనేక సంస్కరణలు తొలుత విమర్శలకు దారితీసినా, భవిష్యత్తులో అద్భుత ఫలితాలనిచ్చాయి. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో భాగంగా హైటెక్ సిటీకి పునాది వేయడం, విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన మార్పులు, ఇంజనీరింగ్ విద్యను ప్రోత్సహించడం వంటి నిర్ణయాలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి.2004లో ఓటమి తర్వాత పదేళ్లపాటు ప్రతిపక్షంలో ఉన్నా పార్టీని కాపాడుకున్నారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా గెలిచారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో ఓటమి, తీవ్ర నిర్బంధ పరిస్థితులు, అరెస్టు వంటి కఠిన సవాళ్లను ఎదుర్కొన్నారు. వాటన్నింటినీ అధిగమించి, 2024లో కూటమితో కలిసి ఘన విజయం సాధించి తిరిగి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. తిరుపతి సమీపంలోని ఓ కుగ్రామం నుంచి మొదలైన ఆయన ప్రయాణం, 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా సాగడం ఆయన రాజకీయ దార్శనికతకు నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మద్యం కుంభకోణం కేసులో మిథున్‌రెడ్డి బెయిల్‌పై హైకోర్టులో సవాల్

**మద్యం కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి**

**ఇంకా దర్యాప్తు పూర్తికాకపోయినా బెయిల్ ఇవ్వడంపై సీఐడీ అభ్యంతరం**



మద్యం కుంభకోణం కేసులో నిందితుడు, వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిలిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పు, దర్యాప్తు మొత్తాన్ని నిర్వీర్యం చేసేలా ఉందని సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హైకోర్టులో వాదనలు వినిపించారు. ఏసీబీ కోర్టు న్యాయాధికారి వైఖరి విస్మయానికి గురిచేస్తోందని లూథ్రా వ్యాఖ్యానించారు.సాక్ష్యాలపై కోర్టు వ్యాఖ్యలు దర్యాప్తుకు ఆటంకం: దర్యాప్తులో ఇప్పటివరకు సేకరించిన సాంకేతిక ఆధారాలు, గూగుల్ టేక్ అవుట్ డేటా, సాక్షుల వాంగ్మూలాలను సాక్ష్యాలుగా పరిగణించలేమని ఏసీబీ కోర్టు పేర్కొనడం దర్యాప్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని సీఐడీ న్యాయవాది వాదించారు. మిథున్‌రెడ్డి విషయంలో దర్యాప్తు ఇంకా పూర్తికాలేదని, ఇంకా అభియోగపత్రం దాఖలు చేయలేదు అని గుర్తుచేశారు.దర్యాప్తు పూర్తయిందనే కోర్టు వ్యాఖ్య తప్పు: ఏసీబీ కోర్టు తన ఉత్తర్వుల్లో "దర్యాప్తు పూర్తయింది కాబట్టి బెయిల్ ఇస్తున్నాం" అని పేర్కొనడం వాస్తవానికి విరుద్ధమని అన్నారు. "ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది, కానీ కోర్టు పూర్తయిందని చెప్పడం తప్పుడు అభిప్రాయాన్ని కలిగిస్తోంది" అని తెలిపారు.

**మొదటి బెయిల్ తిరస్కరణ** – రెండో బెయిల్ మంజూరు: మిథున్‌రెడ్డి వేసిన మొదటి బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు 2025 ఆగస్టు 18న కొట్టేసింది. దానికి కేవలం పది రోజుల తర్వాతే రెండో బెయిల్ పిటిషన్ వేశారని లూథ్రా చెప్పారు. "పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేకపోయినా కోర్టు రెండోసారి బెయిల్ మంజూరు చేయడం ఆశ్చర్యకరం," అని ఆయన అభిప్రాయపడ్డారు.

**నిందితులపై భిన్న వైఖరి:** గోవిందప్ప తదితర నిందితుల విషయంలో దర్యాప్తు పూర్తి కాలేదని డిఫాల్ట్ బెయిల్ ఇచ్చి, మిథున్‌రెడ్డి విషయంలో మాత్రం దర్యాప్తు పూర్తయిందని చెప్పి బెయిల్ ఇవ్వడం భిన్న వైఖరిని ప్రతిబింబిస్తోందని లూథ్రా హైకోర్టు దృష్టికి తెచ్చారు.

**యుఎన్ ఆహ్వానం ఉన్నా జైలులోనే:** న్యూయార్క్‌లో జరిగే యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లేందుకు సెప్టెంబర్ 26న పార్లమెంటరీ కార్యదర్శి నుంచి మిథున్‌రెడ్డికి ఆహ్వాన మెయిల్ వచ్చిందని తెలిపారు. ఆ సమయంలో ఆయన జైల్లో ఉన్నారని, అయినప్పటికీ సెప్టెంబర్ 29న ఏసీబీ కోర్టు బెయిల్ ఇచ్చిందని గుర్తుచేశారు.

**పాస్‌పోర్ట్ విడుదలపై సీఐడీ అభ్యంతరం:** ఏసీబీ కోర్టు ఎలాంటి షరతులు విధించకుండా మిథున్‌రెడ్డి పాస్‌పోర్ట్ విడుదలకు ఉత్తర్వులు ఇవ్వడం సీఐడీని ఆందోళనకు గురిచేసిందని లూథ్రా వాదించారు. ఈ తీర్పులో ప్రస్తావించిన అంశాల ఆధారంగా మద్యం కేసులోని ఇతర నిందితులు కూడా ప్రయోజనం పొందే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

**హైకోర్టు జోక్యం** – బెయిల్ విచారణపై స్టే సూచన: ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి, సీఐడీ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునేంత వరకు ఏసీబీ కోర్టు బెయిల్ పిటిషన్లపై విచారణ జరపకుండా వేచి ఉండాలని కోరారు. విచారణను ఈ నెల 15వ తేదీకి వాయిదా వేశారు.

**మిథున్‌రెడ్డి తరఫు వాదనలు:** మిథున్‌రెడ్డి తరఫున న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించారు. కేసుకు సంబంధించిన దస్త్రాలు తాజాగా అందాయని, వాటిని పూర్తిగా అధ్యయనం చేసేందుకు సమయం ఇవ్వాలని కోరారు. మిథున్‌రెడ్డికి యునైటెడ్ నేషన్స్ సమావేశానికి హాజరు అయ్యే అవకాశం లభించిందని, దానికి అవసరమైన పాస్‌పోర్ట్ విడుదలపై ఏసీబీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు సరైనవేనని వాదించారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం.. తెలంగాణకు మళ్లీ భారీ వర్ష సూచన

**బంగాళాఖాతంలో బలపడుతున్న ఉపరితల ఆవర్తనం**

**రేపటికి అల్పపీడనంగా మారే అవకాశం**

**వచ్చే వారం తెలంగాణలో మళ్లీ కుండపోత వర్షాలు**

**రాబోయే మూడు రోజులు పలు జిల్లాలకు వర్ష సూచన**

**ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలుల హెచ్చరిక**



తెలంగాణలో వర్షాలు ఇప్పట్లో తగ్గుముఖం పట్టేలా లేవు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం బలపడి అల్పపీడనంగా మారనుండటంతో వచ్చే వారం రాష్ట్రంలో మళ్లీ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది.ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా ఒక ద్రోణి కొనసాగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీనికి తోడు బంగాళాఖాతంలో ఉన్న ఉపరితల ఆవర్తనం మరింత బలపడి ఈ నెల 11 నాటికి అల్పపీడనంగా మారే సూచనలున్నాయని తెలిపింది. ఈ ప్రభావంతో రాష్ట్రంలో వచ్చేవారం కుండపోత వర్షాలు తప్పవని హెచ్చరించింది.ఈ నేపథ్యంలో రాబోయే మూడు రోజులపాటు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని అంచనా వేసింది. అలాగే శని, ఆదివారాల్లో భద్రాద్రి–కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లిలో 9.15 సెం.మీ. వర్షం కురవగా, మల్కలపల్లిలో 7.55 సెం.మీ., నల్లగొండ జిల్లా తిప్పర్తిలో 6.78 సెం.మీ. వర్షపాతం రికార్డయినట్లు అధికారులు తెలిపారు. వర్షాకాలం ఆరంభంలో వర్షాలు తక్కువగా ఉన్నప్పటికీ, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో భారీ వర్షాలు కురిశాయని, ఆ ప్రభావం ఇప్పటికీ కొనసాగుతోందని వాతావరణ కేంద్రం తన ప్రకటనలో పేర్కొంది.

# స్థానిక ఎన్నికల నోటిఫికేషన్లు ఆపేస్తున్నాం

**రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన**

**స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే**

**ఎన్నికల నోటిఫికేషన్లను ఆపేస్తున్నట్లు ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం**

**హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల మేరకు నిర్ణయం**



రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు గత నెల 29న జారీ చేసిన నోటిఫికేషన్?లను తక్షణమే నిలిపివేస్తున్నట్లు గురువారం రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. తదుపరి నోటిఫికేషన్ వచ్చే వరకు ఎన్నికల ప్రక్రియను నిలిపివేస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచి, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ప్రవర్తన నియమావళి సహా ఇతర అన్ని ప్రక్రియలు, చర్యల కోసం సెప్టెంబరు 29న ఉదయం నోటిఫికేషన్ ఇచ్చామని ఎన్నికల సంఘం గుర్తు చేసింది. ఈ నెల 9 సాయంత్రానికి హైకోర్టు ఉత్తర్వుల మేరకు వాటన్నింటినీ నిలిపివేస్తున్నామని పేర్కొంది. దీనికి అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ, ఎన్నికల ప్రవర్తన నియమావళి (కోడ్) అమలును సైతం నిలిపివేశామని స్పష్టం చేసింది. గురువారం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే ఇస్తూ, జీవో నెంబర్ 9 పై కూడా స్టే ఇచ్చింది. తదుపరి విచారణ 6 వారాలకు వాయిదా వేసింది.

**పలు జిల్లాల్లో దాఖలైన నామినేషన్లు :** గతంలో నిర్ణయించిన షెడ్యూల్ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో అన్ని జిల్లాల్లో రిటర్నింగ్? అధికారులు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల మొదటి దశ ఎన్నికల కోసం గురువారం ఉదయం 10 గంటలకు నోటిఫికేషన్లు జారీ చేశారు. దీనికి అనుగుణంగా 2,963 ఎంపీటీసీ, 292 జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కూడా ప్రారంభం అయింది. సాయంత్రానికి హైకోర్టు స్టే నిర్ణయం వెలువడడంతో వెంటనే ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమావేశమైంది. అడ్వొకేట్ జనరల్ నుంచి న్యాయసలహా తీసుకుని హైకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల నోటిఫికేషన్లను నిలిపివేసింది.

**ఎక్కడెక్కడ ఎన్ని నామినేషన్లంటే :** రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం జడ్పీటీసీ ఎన్నికలకు 9 జిల్లాల నుంచి 16, ఎంపీటీసీ స్థానాలకు 28 జిల్లాల నుంచి 103 నామినేషన్లు దాఖలు అయ్యాయి.జడ్పీటీసీలకు సిద్దిపేట జిల్లాలో అత్యధికంగా రెండు, నిజామాబాద్, హనుమకొండ, వరంగల్, కుమురం భీం ఆసిఫాబాద్, కరీంనగర్, సంగారెడ్డి, మహబూబాబాద్‌లలో ఒక్కొక్కటి చొప్పున నామినేషన్లు వచ్చాయి. మిగిలిన 22 జిల్లాల నుంచి ఒక్కటీ దాఖలు కాలేదు.ఎంపీటీసీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా 17 నామినేషన్లు దాఖలయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 11, కుమురం భీం ఆసిఫాబాద్‌లో 9, రంగారెడ్డి, నిజామాబాద్‌లలో 8 చొప్పున, నారాయణపేట, నిర్మల్, ఖమ్మం, మహబూబాబాద్‌లలో ఐదేసి, సిద్దిపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలలో మూడేసి, జగిత్యాల, వరంగల్, కామారెడ్డి, నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో రెండేసి నామినేషన్లు దాఖలు అయ్యాయి.ఎంపీటీసీలకు ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, మహబూబ్‌నగర్?, గద్వాల, ములుగు, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్?, సంగారెడ్డి జిల్లాల్లో ఒక్కొక్కటి దాఖలు అయ్యాయి. మెదక్, జనగామ, సూర్యాపేట జిల్లాల్లో ఒక్కరూ నామినేషన్ వేయలేదు.ఎన్నికల ప్రక్రియ మళ్లీ మొదలైనప్పుడు ఈ నామినేషన్లు చెల్లుబాటు అవుతాయని, ఒకవేళ రిజర్వేషన్లు మారితే ఆ అభ్యర్థుల డిపాజిట్ రుసుమును వాపసు ఇస్తారని అధికార వర్గాలు చెప్పాయి.

# వైసీపీ నేత పేరు చెప్పి రూ.18 కోట్లు వసూలు చేసిన మహిళ

**డబ్బులు అడిగితే తిరిగి బాధితులపైనే!**

**మహిళ ఘరానా మోసంపై బాధితుల ఫిర్యాదు**

**రూ.18 కోట్లు మోసం చేసిందని పోలీసులకు బాధితుల ఫిర్యాదు**

**వైసీపీ నేత చెవిరెడ్డి పేరు చెప్పి విద్య అనే మహిళ మోసం చేసిందన్న బాధితులు**

నేటి సమాజంలో ఆర్థిక నేరాలు పెరుగుతున్నాయి. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో కొంతమంది మహిళలూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. సాధారణంగా అధిక వడ్డీ లేదా తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయనే మాటలతో వారిని నమ్మించి, ఆ డబ్బును తమ ఖాతాల్లో జమ చేసుకుంటున్నారు. ఇలాంటి ఓ ఘటన నగరంలో తీవ్ర కలకలం సృష్టించింది. ఓ మహిళ అధిక వడ్డీ ఇస్తానని, బంగారం ఇస్తానని చెప్పి పలువురు మహిళల నుంచి రూ.కోట్లు కాజేసింది. ఈ మోసాన్ని గ్రహించి డబ్బు తిరిగి అడగడానికి వచ్చిన బాధితులపై రౌడీలతో దాడి చేయించింది.

**అసలేమైందంటే**

పోలీసుల వివరాల ప్రకారం, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో విద్య అనే మహిళ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరు చెప్పి మహిళల వద్ద రూ.కోట్లు తీసుకుని మోసం చేసింది. డబ్బులు అడిగేందుకు వచ్చిన బాధితులపై రౌడీలతో దాడి చేయించింది. చిత్తూరు జిల్లాకు చెందిన విద్య అనే మహిళ 2022లో సికింద్రాబాద్‌లో నివాసం ఉండి, చాలా మంది మహిళలను పరిచయం చేసుకుంది.దాదాపు రూ.18 కోట్లు మోసం : వీరికి అధిక వడ్డీ ఇస్తానని, మరికొంతమందికి బంగారం ఇస్తానని చెప్పి మహిళల నుంచి దాదాపు రూ.18 కోట్లు తీసుకుంది. డబ్బులు తీసుకున్న అనంతరం సికింద్రాబాద్ నుంచి సంగారెడ్డి జిల్లా పటాన్?చెరులోని ఓ విల్లాలో ఉంటుంది. అయితే మహిళలు డబ్బులు అడగడంతో రేపు మాపు అంటూ కాలం గడుపుకుంటూ వచ్చింది. బాధితులు డబ్బులు ఇవ్వమని గట్టిగా అడగడంతో గురువారం తన ఇంటికి రమ్మని చెప్పింది.

**సుత్తితో, కర్రలతో మహిళలపై దాడి :** దాదాపు 15 మంది ఆమె ఇంటికి వెళ్లడంతో విద్య తన అనుచరులతో కలిసి రాడ్లు, సుత్తి, కర్రలతో మహిళలపై దాడి చేసింది. దీంతో కలమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలు కావడంతో పటాన్?చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. ఆమెను మెరుగైన చికిత్స కోసం ఉస్మానియాకు తరలించారు. మిగతా బాధితులు పటాన్?చెరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు."జైపూర్ నుంచి హెూల్‌సేల్‌లో కేజీ లెక్కన గోల్డ్ తీసుకొస్తా అని చెప్పింది. రూ.35 వేలకు తులం ఇస్తా అని నమ్మించింది. నాకు డబ్బులు కడితే నేను తెస్తా అని చెప్పడంతో ఓ ప్లాట్ అమ్మి డబ్బులు ఇచ్చాను. ఆరుగురి దగ్గర డబ్బు అప్పు చేసి, ఆమెకు డబ్బులు ఇప్పించా. మొత్తం కలిపి రూ.58 లక్షలు ఒకటి, మరో రూ.38 లక్షలు ఒకటి ఇప్పించా. రెండు నెలల క్రితం ఆ డబ్బులు అడగడానికని వెళితే, రెండుసార్లు నాపై దాడి చేసింది. సీసీ కెమెరా ఫుటేజ్ చూశారు కానీ పటాన్?చెరువు సీఐ దానిపై యాక్షన్ తీసుకోలేదు. తాజాగా మరోసారి వెళితే ఇప్పుడు రౌడీలతో దాడి చేయించింది.



# వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలో అందుబాటులోకి డయలర్ హబ్ ఫీచర్..!




ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్ వాట్సాప్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మెటా కంపెనీ యాప్‌ను ఉపయోగిస్తున్నారు. వాట్సాప్‌కు 3.5 బిలియన్లకుపైగా యూజర్లు ఉన్నారు. మేసేజింగ్, ఫొటోలు, వీడియోలు, వాయిస్ కాల్స్, వీడియో కాల్స్, మనీ ట్రాన్స్‌ఫర్ ఫీచర్స్ ఉన్నాయి. ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్ వాట్సాప్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మెటా కంపెనీ యాప్‌ను ఉపయోగిస్తున్నారు. వాట్సాప్‌కు 3.5 బిలియన్లకుపైగా యూజర్లు ఉన్నారు. మేసేజింగ్, ఫొటోలు, వీడియోలు, వాయిస్ కాల్స్, వీడియో కాల్స్, మనీ ట్రాన్స్‌ఫర్ ఫీచర్స్ ఉన్నాయి. అదే సమయంలో ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్స్‌ను తీసుకువస్తూ యూజర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నది. తాజాగా మరో ఫీచర్‌ను తీసుకురాబోతున్నది. ఈ డయలర్ హబ్ ఫీచర్ సాయంతో కాంటాక్ట్ నంబర్ సేవ్ చేసుకునే వీలు కల్పిస్తున్నది. అలాగే ప్రత్యేకంగా చాట్ విండోను సైతం ఓపెన్ చేయాల్సి అవసరం ఉండదు. చాలామంది తమ పనులపై ఎవరికైనా వాట్సాప్ కాల్ చేయాలనుకున్నప్పుడు ప్రస్తుతం నంబర్ సేవ్ చేసుకొని మాట్లాడుతుంటారు. కొత్త వ్యక్తులకు ఎక్కువ ఫోన్లు చేయాల్సిన వచ్చిన సమయంలో ప్రతిసారీ కాంటాక్ట్ నంబర్‌ను సేవ్ చేయాల్సిన ఇబ్బంది ఉంది. అదే సమయంలో మొబైల్ కాంటాక్ట్ లిస్ట్ భారీగా పెరుగుతుంది. వాట్సాప్ తీసుకువస్తున్న కొత్త అప్‌డేట్‌తో మీరు ఇకపై ఎవరికైనా కాల్ చేయడానికి చాట్‌ను ఓపెన్ చేయాల్సిన అవసరం గానీ.. నంబర్‌ను సేవ్ చేయాల్సిన పని ఉండదు. ఆండ్రాయిడ్, ఐవోఎస్ యూజర్ల కోసం కొత్త కాల్ హబ్ అన్ని కాలింగ్ ఫీచర్స్‌ను ఒకే చోటుకు తీసుకువస్తున్నది వాట్సాప్. యూజర్లు ఇకపై వేర్వేరు స్క్రీన్‌లకు నావిగేట్ చేయకుండా కాల్స్‌ను చేయొచ్చు. కాల్ షెడ్యూల్ పెట్టొచ్చు. డయలర్‌ను ఉపయోగించవచ్చు. కొత్త కాల్స్ ట్యాబ్ ఇప్పుడు ఏకీకృత ఇంటర్‌ఫేస్‌ను కలిగి ఉంది. ఇక్కడి నుంచే యూజర్లు నేరుగా కాల్ చేసుకోవచ్చు. కాల్స్‌ను కాల్‌లను షెడ్యూల్ చేయడంతో పాటు డయలర్ నుంచి నంబర్‌కి డయల్ చేయొచ్చు. ఈ మార్పు కాలింగ్‌ను వేగంగా, సులభతరంగా ఉండనున్నది. యూజర్లు మొదట కాల్స్ బటన్‌పై క్లిక్ చేయాల్సి. ఆ తర్వాత కుడివైపున పైన పస్ల్ గుర్తు కనిపిస్తుంది. ఇందులో న్యూ కాల్ లింక్, కాల్ ఏ నంబర్, న్యూ కాంటాక్ట్, షెడ్యూల్ కాల్స్ ఆప్షన్ కనిపిస్తాయి. ఇందులో ఇందులో కాల్ ఏ నంబర్‌పై క్లిక్ చేస్తే డయలర్ ఓపెన్ అవుతుంది. ఏ నంబర్‌కు అయితే ఫోన్ చేయాలనుకున్నారో ఆ నంబర్ నెంబర్‌ను ఎంటర్ చేసి కాల్ చేయవచ్చు. కాల్‌ను సైతం షెడ్యూల్ చేసుకునే వీలుంటుంది. కొత్త షెడ్యూలింగ్ ఫీచర్ ముందుగానే కాల్‌లను ప్లాన్ చేసుకోవడానికి, చాట్ ద్వారా వివరాలను పంచుకోవడానికి అనుమతి ఉంటుంది. ఇక బిజినెస్ అకౌంట్స్ ఇప్పుడు వెరిఫికేషన్ బ్యాడ్జ్ అందుకుంటాయి. ఖాతా నిజమైనదా? కదా? అని యూజర్లు సులభంగా గుర్తించేందుకు వీలుంటుంది. ఈ ఫీచర్ మోసాల బారినపడకుండా కాపాడుతుంది. కొత్త కాల్ హబ్ ఫీచర్ కాలింగ్‌ను సులభతరం చేస్తుంది

# ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్




ఏ 5 ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ) మరోసారి సత్తాచాటింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ ఎంబీఏ కాలేజీల జాబితాలో టాప్-5 ర్యాంక్ సాధించింది. ఈ విషయాన్ని లింక్డిన్ తాజా సర్వేలో వెల్లడైంది. హైదరాబాద్, సెప్టెంబర్ 16: ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ) మరోసారి సత్తాచాటింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ ఎంబీఏ కాలేజీల జాబితాలో టాప్-5 ర్యాంక్ సాధించింది. ఈ విషయాన్ని లింక్డిన్ తాజా సర్వేలో వెల్లడైంది. వరుసగా మూడో ఏడాది టాప్-100 గ్లోబల్ బిజినెస్ స్కూల్స్ జాబితాను విడుదల చేసింది. దీంట్లో గతేడాది ఆరో స్థానంలో నిలిచిన ఐస్‌బీ..ఈసారి ఐదో స్థానానికి ఎగబాకింది. అలాగే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్-అహ్మదాబాద్ తన స్థానాన్ని 19వ ర్యాంక్ నుంచి 17 ర్యాంక్‌కు పెంచుకున్నది. ఈ జాబితాలో నూతనంగా ఐఐఎం కొల్‌కతా 16వ స్థానాన్ని కైవసం చేసుకున్నది. ఐఐఎం బెంగళూరుకు 20వ స్థానం లభించింది

# టెకీలకు హైదరాబాదే అడ్డా టెక్నాలజీ



జాబ్ మార్కెట్‌లో బెంగళూరుకు హైదరాబాద్ గట్టి పోటీనిస్తున్నది. సీనియర్ ఇంజినీర్లకు, కొత్త బృందాల నిర్మాణానికి దేశ, విదేశీ సంస్థలు హైదరాబాద్‌నే కేంద్రంగా ఎంచుకుంటున్నాయి మరి. దీంతో డాటా ఇంజినీరింగ్, కృత్రిమ మేధస్సు (ఏఐ), రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్‌అండ్‌డీ) విభాగాలకు కేరాఫ్ అడ్రస్‌గా విరాజిల్లుతూ వస్తున్న బెంగళూరుకు హైదరాబాద్ వేగంగా ప్రత్యామ్నాయమవుతున్నదిప్పుడు. జాబ్ మార్కెట్‌లో బెంగళూరుకు గట్టి పోటీడాటా ఇంజినీరింగ్, ఏఐ, ఆర్‌అండ్‌డీల్లో పెద్ద కొలువులు ఇక్కడేహైదరాబాద్/బెంగళూరు, ా టెక్నాలజీజాబ్‌మార్కెట్‌లో బెంగళూరుకు హైదరాబాద్ గట్టి పోటీనిస్తున్నది.సీనియర్ ఇంజినీర్లకు, కొత్త బృందాల నిర్మాణానికి దేశ, విదేశీ సంస్థలు హైదరాబాద్‌నే కేంద్రంగా ఎంచుకుంటున్నాయి మరి. దీంతో డాటా ఇంజినీరింగ్, కృత్రిమ మేధస్సు (ఏఐ), రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్‌అండ్‌డీ) విభాగాలకు కేరాఫ్ అడ్రస్‌గా విరాజిల్లుతూవస్తున్న బెంగళూరుకు హైదరాబాద్‌వేగంగా ప్రత్యామ్నాయమవుతున్నదిప్పుడు. హైదరాబాద్‌కు సీనియర్ స్థాయి ఉద్యోగులను కంపెనీలు పంపుతున్నాయని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. పెరుగుతున్న జీతాలుబెంగళూరుతో పోల్చితే ఆయా ఉద్యోగుల వార్షిక జీతాలు హైదరాబాద్‌లో ఎక్కువగా పెరుగుతున్నాయి. సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ ఇంజినీరింగ్ ఉద్యోగుల జీతాలు ఈ ఏడాది 8.6 శాతం పెరిగి హైదరాబాద్‌లో రూ.30.4 లక్షలకు చేరాయి. బెంగళూరులో 5.6 శాతం వృద్ధితో రూ.33.8 లక్షలుగా ఉన్నాయని టీమ్‌లీజ్ సంస్థ తెలిపింది. అలాగే ఇంజినీరింగ్, ఆర్‌అండ్‌డీ ఉద్యోగుల వేతనాలు హైదరాబాద్‌లో 11.1 శాతం ఎగిసి రూ.20 లక్షలకు చేరితే, బెంగళూరులో 6.5 శాతం పెరిగి రూ.24.5 లక్షలుగానే ఉన్నాయి. ఇక వేగంగా పెరుగుతున్న జీతాలు, భారీ సాలరీ ప్యాకేజీలేగాక.. జీవనశైలి, నివాసయోగ్యత కూడా బాగుండటం, ఖర్చులు తక్కువగా ఉండటం హైదరాబాద్‌పట్ల ఉద్యోగుల్లో డిమాండ్‌ను పెంచుతున్న అంశాలుగా నిలుస్తున్నాయని ఉద్యోగ నియామకాల కన్సల్టెన్సీ సంస్థ అడెకో భారతీయ మేనేజర్ సునీల్ చెమ్మన్‌కోటిల్ తెలిపారు. రియల్ ఎస్టేట్ పెట్టుబడులపై లాభాలు, ఇతరత్రా సదుపాయాలు చిన్న కంపెనీలనూ ఆకర్షిస్తున్నాయని చెప్పారు. ఇందుకే హైదరాబాద్‌కు డిమాండ్‌విస్తరణకు వీలుగా నగరం చుట్టూ పెద్ద మొత్తంలో భూములుజీవన వ్యయం తక్కువగా ఉండటం, మెరుగైన మౌలిక సదుపాయాలుపరిమిత ఖర్చుల్లోనే కంపెనీల ఏర్పాటుకు అవకాశాలుపుష్కలంగా నెలకొల్పుతున్న జీసీసీలు. ఇప్పటికే 355 ఉన్నాయి. ఫార్మాస్యూటికల్, ఇంజినీరింగ్‌లకు హబ్‌గా పేరుఅందుబాటులో పెద్ద ఎత్తున సాంకేతిక ప్రతిభ ఉన్న గ్రాడ్యుయేట్లుగూగుల్, మైక్రోసాఫ్ట్, జేపీమోర్గాన్, డీబీఎస్ బ్యాంక్, బాష్, హ్యుందాయ్ మొబిస్, ఈస్ట్‌మన్ కెమికల్, మెటా, గోల్డ్‌మన్ సాచ్స్ సంస్థలు తమ హైదరాబాద్ సెంటర్లను ఏఐ ఆర్‌అండ్‌డీ ల్యాబ్‌లుగా రూపాంతరం చేస్తున్నాయి. క్వాల్‌కామ్, మైక్రాన్, వెరిజోన్, ఏబీబీ వంటి అమెరికా, స్విస్ కంపెనీలతోపాటు ఎల్‌అండ్‌టీ వంటి దేశీయ సంస్థలూ హైదరాబాద్‌లో కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నాయి

# భారీగా లాభపడిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. భారత్-అమెరికా దేశాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతుండటంతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఫలితంగా కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ మళ్లీ 82 వేల మైలురాయిని అధిగమించింది. దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. భారత్-అమెరికా దేశాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతుండటంతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఫలితంగా కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ మళ్లీ 82 వేల మైలురాయిని అధిగమించింది. ఇంట్రాడేలో 600 పాయింట్లకు పైగా ఎగబాకిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 594.95 పాయింట్లు లాభపడి 82,380.69 పాయింట్ల వద్ద లాభపడింది. మరో సూచీ నిఫ్టీ 169.90 పాయింట్లు అందుకొని 25,239.10 వద్ద స్థిరపడింది. వాణిజ్యంపై అమెరికా-భారత్ దేశాల మధ్య ప్రారంభమైన చర్చలు ఈసారి కొలిక్కి వచ్చే అవకాశాలుండటం మదుపరులను కొనుగోళ్ల వైపు నడిపించాయి. దీనికి తోడు అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను పావు శాతం తగ్గించే అవకాశాలుండటం కూడా కొనుగోళ్లకు ఉత్సాహాన్ని నింపిందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. వచ్చేవారం నుంచి జీఎస్టీ నూతన రేట్లు అమలులోకి రానుండటంతో వాహన, కన్జ్యూమర్ డ్యూరబుల్ రంగ షేర్లు భారీగా పుంజుకున్నాయన్నారు

# ఐఫోన్ యూజర్లకు బిగ్ అప్‌డేట్.. సరికొత్త గా లిక్విడ్ గ్లాస్ డిజైన్‌తో ఐవోఎస్ 26..!



ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్ ఐఫోన్ యూజర్లకు భారీ అప్‌డేట్‌ను అందించింది. కొత్తగా తీసుకువచ్చిన ఐవోఎస్ 26 పేరుతో తాజాగా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను తీసుకువచ్చింది. ఇది 2025లో విడుదలైన అగ్రశ్రేణి టెక్నికల్ అప్‌డేట్‌గా నిలవనుంది. ఐఫోన్ ఎక్స్‌పీరియన్స్‌ను పూర్తిగా మార్చేయనున్నది. ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్ ఐఫోన్ యూజర్లకు భారీ అప్‌డేట్‌ను అందించింది. కొత్తగా తీసుకువచ్చిన ఐవోఎస్ 26 పేరుతో తాజాగా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను తీసుకువచ్చింది. ఇది 2025లో విడుదలైన అగ్రశ్రేణి టెక్నికల్ అప్‌డేట్‌గా నిలవనుంది. ఐఫోన్ ఎక్స్‌పీరియన్స్‌ను పూర్తిగా మార్చేయనున్నది ఇది ఐఫోన్స్ రూపురేఖలను పూర్తిగా మార్చేయనున్నది. ముఖ్యంగా 'లిక్విడ్ గ్లాస్ డిజైన్' అనే సరికొత్త విజువల్ థీమ్‌తో పాటు మొత్తం 26 అధునాతన ఫీచర్లతో వినియోగదారులకు అద్భుతమైన అనుభూతిని అందించేందుకు సిద్ధమైంది. ఈ అప్‌డేట్ ఐఫోన్‌ను మరింత స్మార్ట్‌గా, ఆకర్షణీయంగా మార్చడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లో ప్రధాన ఆకర్షణగా 'లిక్విడ్ గ్లాస్ డిజైన్' నిలుస్తున్నది. గ్లాస్ తరహాలో పారదర్శకంగా ఉండే ఈ కొత్త డిజైన్, స్క్రీన్‌పై ఉన్న కంట్రోల్స్, బటన్లకు ఓ కొత్తదనం తీసుకువచ్చింది. ఫోన్ కదలికలకు అనుగుణంగా కదలడం, వాడకాన్ని మరింత నెమ్మదిగా, శాంతంగా, ఆకర్షణీయంగా మార్చనున్నాయి. లాక్ స్క్రీన్, హోమ్ స్క్రీన్, కంట్రోల్ సెంటర్స్‌లో డైనమిక్ హైలైట్స్, కలర్ మార్పులు విశేష ఆకర్షణగా నిలువనున్నాయి. అంతేకాకుండా, లాక్ స్క్రీన్‌లోని ఫోటోకు అనుగుణంగా టైమ్ 3%ణ% ఎఫెక్ట్‌తో ప్రదర్శించబడే విధానం వినియోగదారులను అలరిస్తోంది. యాప్ ఐకాన్లను లైట్, డార్క్, కలర్ టింటెడ్, గ్లాస్ స్టైల్‌ల్లో మోడిఫై చేసుకునే కొత్త ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. యాపిల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఫీచర్లకు పెద్దపీట వేయడం గమనార్హం. ముఖ్యంగా 'లైవ్ ట్రాన్స్‌లేషన్' ఫీచర్ ద్వారా మెసేజెస్ యాప్‌లో చైనీస్, ఫ్రెంచ్, జర్మన్ సహా ఎనిమిది భాషల్లో వచ్చిన సందే శాలను ఆటోమేటిక్‌గా ట్రాన్స్‌లేట్ చేసేసౌలభ్యం లభిస్తోంది. ఫేస్‌టైమ్ వీడియో కాల్స్‌లో రియల టైమ్‌లో చూపించేవిధానంచాట్ అనుభూతిని మరింతప్రభావవంతంగా మార్చేయనున్నది. అలాగే, సాధారణ ఫోన్ కాల్స్‌లో అవతలి వ్యక్తి మాట్లాడే భాషను యూజర్ కోరుకున్న భాషలోకి అనువదించి వినిపించే ఫీచ ర్ కూడా ఉంది. ఎయిర్ పాడ్స్ వాడుతున్న సమయంలో ప్రత్యక్ష ంచేసుకోవచ్చు. వినియోగదారుల సమయాన్నిఆదాచేసేందుకు యాపిల్‌కొత్తస్మార్ట్‌ఫీచర్లను ప్రవేశపెట్టింది. 'కాల్ స్క్రీనింగ్' ఫీచర్ ద్వారా తెలియని నంబర్ల నుంచి ఫోన్‌కు వచ్చిన కాల్ ముందు.. రింగ్ ముందే సిస్టమ్ వారి వివరాలను అడిగి, వినియోగదారుడికి సమాచారంగా తెలియజేస్తుంది. అనవసర కాల్స్‌కి స్పందించాల్సిన అవసరం లేకుండా ఇది సహాయపడుతుంది. 'హోల్డ్ అసిస్టెంట్' అనేమరో కొత్తఫీచర్ ద్వారా కస్టమర్‌కేర్ కాల్స్ లోహోల్డ్‌లో వేచిఉండాల్సిన బాధ్యతను ఐఫోన్ తీసుకుంటుంది. ఏజెంట్ అందుబాటులోకి వచ్చేదాకా లైన్‌లో ఉండి, వెంటనే నోటిఫికేషన్ రూపంలో వినియోగదారునికిసమాచారంఅందిస్తుంది. 26లో వినియోగదారుల క్రియేటివిటీకి సహాయపడే అనేక ఫీచర్లు చేరాయి. 'జెన్‌మోజీ క్రియేషన్' ద్వారా ఎమోజీలను వివరణలతో కలిపి కొత్త ఎక్స్‌ప్రెషన్స్‌ను రూపొందించుకునే అవకాశాన్ని ఆపిల్ కల్పించింది. 'ఇమేజ్ ప్లేగ్రౌండ్' ఫీచర్ ద్వారా వినియోగదారులు చాట్‌జీపీటీ తరహాలో చిత్రాలను సైతం రూపొందించుకునే వీలుంటుంది. ఇక మెసేజెస్ యాప్‌లో ప్రతి చాట్‌కు వేర్వేరు బ్యాక్‌గ్రౌండ్‌లను సెట్ చేసుకునే సౌలభ్యం అందుబాటులో ఉంటుంది. గ్రూప్ చాట్స్‌లో పోల్స్ నిర్వహించే సదుపాయం, మ్యాప్స్‌లో ప్రతిరోజూ వినియోగించే మార్గాలను ముందుగానే గుర్తించే ఫీచర్, యాపిల్ మ్యూజిక్‌లో పాటలను డీజే స్టైల్‌లో ఆటోమిక్స్ చేయడం వంటి మరిన్ని ఫీచర్లు ఈ అప్‌డేట్‌లో ఉన్నాయి. అలాగే, మూడు కీలక అంశాల్లో విప్లవాత్మక మార్పులు సైతం ఉన్నాయి

# ఓలా రోడ్‌స్టర్ ఎక్స్‌ం మాడల్..



ధర రూ.1,89,999 ఓలా..మార్కెట్లోకి ప్రత్యేక ఎడిషన్‌గా రోడ్‌స్టర్ ఎక్స్‌ం మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 9.1 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ మాడల్ ధరను రూ. 1, 89,999గా నిర్ణయించింది. ఓలా..మార్కెట్లోకి ప్రత్యేక ఎడిషన్‌గా రోడ్‌స్టర్ ఎక్స్‌ం మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 9.1 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ మాడల్ ధరను రూ. 1, 89,999గా నిర్ణయించింది. దీంతోపాటు 5.2 కిలోవాట్ల బ్యాటరీతో తయారైన ఎస్1 ప్రొం మాడల్‌ను రూ.1,69,999కి విక్రయించనున్నది. ఈ రెండు వాహనాలు ఈ నవరాత్రి నుంచి డెలవరి చేయనున్నట్టు ప్రకటించింది. దీంతోపాటు స్పోర్ట్స్ స్కూటర్ విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి నూతన ఎస్1 ప్రొ స్పోర్ట్ మాడల్‌ను విడుదల చేయనున్నట్టు ప్రకటించింది

# మరోసారి రికార్డు స్థాయికి బంగారం, వెండి ధరలు.. తులం ఎంత పలుకుతుందంటే..?



పసిడి ధరలు కొనుగోలుదారులకు మళ్లీ షాక్ ఇచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ధరలు మరోసారి పెరిగి మరోసారి రికార్డు స్థాయికి చేరాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల బంగారంపై రూ.1800 పెరిగి తులానికి రూ.1,15,100కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల పుత్తడి ధర సైతం రూ.1800 పెరిగి.. తులం రూ.1,14,600 జీవితకాల గరిష్టానికి చేరుకుంది. పసిడి ధరలు కొనుగోలుదారులకు మళ్లీ షాక్ ఇచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ధరలు మరోసారి పెరిగి మరోసారి చేరుకుంది. అదే సమయంలో వెండి సైతం రూ.570కి చేరింది. దాంతో కిలో ధర రూ.1,32,870 పెరిగి ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. డాలర్ బలహీనపడడం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు కోత అంచనాల నేపథ్యంలో పసిడి ధరలు గరిష్టానికి చేరుకున్నాయి. డాలర్ ఇండెక్స్ పది వారాల కనిష్టానికి పడిపోయింది. దాంతో విలువైన లోహాలకు మద్దతుగా నిలిచిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. ఫెడరల్ రిజర్వ్ సమావేశంలో వడ్డీ రేట్లలో భారీగా కోతలు విధించాలని అధ్యక్షుడు ట్రంప్ భారీగా ఒత్తిడి తెస్తున్నారు. దాంతో బంగారం ర్యాలీకి మరింత ఊతమిచ్చినట్లయ్యిందని చెప్పారు. ఉపాధి డేటా బలహీనంగా ఉండడం, ట్రంప్ ప్రభావం నేపథ్యంలో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాలు పెంచాయన్నారు. ఆరు కరెన్సీల బాస్కెట్‌తో పోలిస్తే డాలర్ ఇండెక్స్ 0.28శాతం తగ్గి 97.03కి చేరుకుంది. ఇది బులియన్ మార్కెట్‌లో ధరలకు మరింత మద్దతుగా నిలిచింది.ఖవిదేశీ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 3,698.94 డాలర్లకు పెరిగి కొత్త గరిష్ఠ స్థాయికి చేరుకుంది. అదే సమయంలో స్పాట్ వెండి 0.10 శాతం పెరిగి ఔన్సుకు 42.72 డాలర్లకు ఎగిసింది. అమెరికా ఫెడ్ రిజర్వ్ రెండురోజుల పాలసీ సమావేశం నేపథ్యంలో బంగారం భారీగా ట్రేడవుతుందని ఆగ్మాంట్ రీసెర్చ్ విభాగం చీఫ్ రెనిషా చైనాని పేర్కొన్నారు. డిసెంబర్ తర్వాత తొలిసారిగా బుధవారం ఫెడ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశం ఉందని, వచ్చే ఏడాది కూడా ఈ సడలింపు కొనసాగుతుందని మార్కెట్లు అంచనా వేస్తున్నారు. ఈ వారంలో జరిగే జెరోమ్ పావెల్ విలేకరుల సమావేశాన్ని పెట్టుబడిదారులు, వ్యాపారులు నిశితంగా పరిశీలిస్తారని రెనిషా తెలిపారు. భౌగోళిక రాజకీయ నష్టాలు, కొనసాగుతున్న సుంకాల ఉద్రిక్తతలు సురక్షితమైన పెట్టుబడులకు డిమాండ్‌ను పెంచుతున్నాయని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా తెలిపారు. ప్రతికూల పరిస్థితులు పెట్టుబడిదారులను బంగారంలో పెట్టుబడి పెట్టడానికి ప్రేరేపిస్తున్నాయని చెప్పారు. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1.19,930 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.1,02,600 వద్ద కొనసాగుతున్నది. కిలో వెండి రూ.1.44లక్షలు పలుకుతున్నది

# బిస్కెట్లు, సబ్బులు, టూత్‌పేస్ట్‌లపై జీఎస్టీ తగ్గుతుందా..? ఎఫ్‌ఎంసీజీ కంపెనీలు ఏం చెప్పాయంటే..?




కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీలో సంస్కరణలు తీసుకువచ్చింది. ప్రస్తుతం ఉన్న నాలుగు స్లాబులను కుదిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇకపై 5శాతం, 18శాతం జీఎస్టీ శ్లాబులు మాత్రమే ఉండనున్నాయి. దాంతో పాటు కొత్తగా సీన్ జీఎస్టీని తీసుకువచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీలో సంస్కరణలు తీసుకువచ్చింది. ప్రస్తుతం ఉన్న నాలుగు స్లాబులను కుదిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇకపై 5శాతం, 18శాతం జీఎస్టీ శ్లాబులు మాత్రమే ఉండనున్నాయి. దాంతో పాటు కొత్తగా సీన్ జీఎస్టీని తీసుకువచ్చింది. ఇందులో లగ్జరీ వస్తువులతో పాటు కొన్ని వస్తువలపై 40శాతం జీఎస్టీని వసూలు చేయనున్నది. జీఎస్టీ సంస్కరణలు ఈ నెల 22 నుంచి అమలులోకి రానున్నాయి. అయితే, సంస్కరణలు అమలులోకి వస్తే చిన్న బిస్కెట్ ప్యాకెట్స్, సబ్బులు, టూత్‌పేస్ట్ ప్యాకెట్ల ధరలు తగ్గుతాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పన్ను శ్లాబ్ తగ్గినా.. తక్కువ విలువ ఉన్న వస్తువుల రిటైల్ అమ్మకం ధరలువినియోగదారులకు బదిలీ చేయడం కుదరదని ఎఫ్‌ఎంసీజీ కంపెనీలు పేర్కొంటున్నాయి. ఇదే విషయాన్ని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు అండ్ కస్టమ్స్ (%జదీ×జ%)కి విన్నయించాయి. జీఎస్టీ రేట్ల తగ్గింపునకు అనుగుణంగా రూ.5, రూ.10, రూ.20 ధర కలిగిన చిన్న ప్యాకెట్లపై ఎంఆర్‌పీని తగ్గించలేమని ఆయా కంపెనీలు సీబీఐసీకి చెప్పాయి. ధరలను తగ్గించడంతో గందరగోళానికి గురయ్యే అవకాశం ఉందని.. సమయంలో లావాదేవీలు ఇబ్బందికరంగా ఉండే అవకాశం ఉందని తెలిపాయి. గతంలో రూ.20 ధర ఉన్న బిస్కెట్లపై 18శాతం జీఎస్టీ వర్తించేది. ఈ నెల 22 తర్వాత జీఎస్టీ 5శాతానికి తగ్గనున్నది. ఈ క్రమంలో రూ.20 బిస్కెట్ల ప్యాకెట్ ఎంఆర్‌పీ ధర రూ.17.80 నుంచి 18 తగ్గుతుంది. అయితే, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ఎగ్జిక్యూటివ్ మాట్లాడుతూ.. జీఎస్టీ రేట్ల తగ్గింపునకు అనుగుణంగా వినియోగదారులకు ఆ ప్రయోజనం అందిస్తామన్నారు. రూ.20 బిస్కెట్ ప్యాకెట్ ధర రూ.20 నుంచి రూ.18కి తగ్గుతుందన్నారు. అయితే, అదే ధరలు కొనసాగినప్పటికీ.. అదనంగా పరిమాణం పెంచనున్నట్లు వెల్లడించారు. అంటే బిస్కెట్ ప్యాకెట్ అదే ధర వర్తించినప్పటికీ.. బరువు మాత్రం ఎక్కువగా ఉంటుందని వివరించారు. ఈ నిర్ణయం ధరల స్థిరత్వాన్ని కాపాడుతుందని.. వినియోగదారులకు అదనపు పరిమాణంతో ఎక్కువ లాభం పొందుతారన్నారు.

# అందాల ఎంపీ ర్యాంప్ వాక్








బాలీవుడ్ స్టార్ హీరోయిన్, ప్రస్తుత ఎంపీ కంగనా రనౌత్ చాలా కాలం తర్వాత ర్యాంప్ వాక్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఎంపీగా గెలిచిన తర్వాత కంగనా కనీసం సినిమాలను కూడా ఎక్కువ చేయడం లేదు. ఆమె సినిమాల సంఖ్య చాలా తక్కువ అయింది. అంతే కాకుండా ఆమె సినిమా కార్యక్రమాలకు హాజరు కావడం కూడా చాలా తగ్గింది. దాంతో ఆమె మెల్ల మెల్లగా ఇండస్ట్రీకి దూరం అవుతుందా అంటూ చాలామంది కామెంట్స్ చేశారు. ఈ సమయంలో ఆమె ఒక ఫ్యాషన్ షో లో పాల్గొనడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ కంగనా సొంతం అనే విషయం తెల్సిందే. ఆమె సాధారణంగానే చాలా అందంగా ఉంటుంది. అలాంటిది ఫ్యాషన్ షో లో ర్యాంప్ వాక్ చేస్తే ఖచ్చితంగా జనాలు చూపు తిప్పుకోలేరు అనడంలో సందేహం లేదు. అలాంటి ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కంగనా రనౌత్ ర్యాంప్ వాక్.. ప్రముఖ ఫ్యాషన్ డిజైనింగ్ సంస్థ రాబ్తా నిర్వహించిన ఫ్యాషన్ వీక్‌లో కంగనా రనౌత్ పాల్గొంది. పెళ్లి కూతురు తరహా మేకోవర్, ఔట్ ఫిట్ తో కంగనా సర్‌ప్రైజ్ చేసింది. విభిన్నమైన జ్యువెలరీ ధరించడం ద్వారా కంగనా అందరి దృష్టిని ఆకర్షించింది. ఫ్యాషన్ రంగంలో కంగనా తర్వాతే మరెవ్వరైనా అంటూ చాలా సార్లు నిరూపితం అయింది. ఇప్పుడు మరోసారి ఆమె తన సత్తా చాటింది అనడంలో సందేహం లేదు. సినిమాలకు దూరంగా ఉన్నా కూడా కంగనా ఇలాంటి ఫ్యాషన్ షో ల ద్వారా అభిమానుల ముందుకు రావడం ద్వారా అంతా హ్యాపీగా ఉన్నారు. ఇక ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కంగనా అందంకు అంతా ఫిదా అవుతున్నారు, కొందరు మాత్రం ఒక ఎంపీ అయ్యి ఉండి ఇలా ఫ్యాషన్ షో లో పాల్గొనడం ఎంత వరకు కరెక్ట్ అంటూ ప్రశ్నిస్తున్న వారు కూడా ఉన్నారు. అందమైన కంగనా ఫోటోలు వైరల్ సాంప్రదాయ దుస్తుల్లో కనిపించిన కంగనా రనౌత్ సోషల్ మీడియాలో ఎప్పుడూ సెన్సేషన్ అనడంలో సందేహం లేదు. అలాంటి కంగనా రనౌత్ ఇలా సరికొత్త అలంకరణతో ఆకట్టుకుంటోంది. కంగనా రనౌత్ కి ఫైర్ బ్రాండ్ ఇమేజ్ ఉంది. ఆమె ఎక్కువగా వివాదాలతోనే ఉంటుంది అంటారు. అలాంటి కంగనా ఈ మధ్య కాలంలో సినిమాల గురించి ఎక్కువ మాట్లాడలేదు, అంతే కాకుండా ఆమె సినిమా ఇండస్ట్రీకి చెందిన ఎవరి గురించి విమర్శలు చేయలేదు. సినిమాల్లో కంగనా రీ ఎంట్రీ ఉంటుందా అని చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వారు అందరికీ ఖచ్చితంగా తాను భవిష్యత్తులో మరిన్ని సినిమాలు చేస్తాను అన్నట్లుగా కంగనా సమాధానం చెప్పుకొచ్చింది. ఎంపీగా ఉన్నప్పటికీ తాను సినిమాలు చేసేందుకు రెడీగా ఉన్నాను అంటూ ఇటీవల ఒక చిట్ చాట్‌లో చెప్పిన విషయం తెల్సిందే. హాలీవుడ్ మూవీలో కంగనా లేడీ ఓరియంటెడ్ కథల విషయంలో ప్రస్తుతం కంగనా ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. హీరోతో రొమాంటిక్ సీన్స్ లేకుండా, హీరోల పక్కన హీరోయిన్ పాత్రలు కాకుండా లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేయడం ద్వారా ఎంపీగా తన గౌరవంను కంగనా దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఆమె వద్దకు ఫిల్మ్ మేకర్స్ ఉమెన్ సెంట్రిక్ కథలను తీసుకు వెళ్తున్నారట. ఈ మధ్య కాలంలో ఈమె ఒక హాలీవుడ్ సినిమాను చేసేందుకు ఒప్పుకుందనే వార్తలు వస్తున్నాయి. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక అనురాగ్ రుద్ర దర్శకత్వంలో ఒక సినిమాను ప్రారంభించేందుకు కంగనా రెడీ అవుతోంది. అది వచ్చే ఏడాదిలో ప్రారంభం అయ్యి, అదే ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి అంటూ బాలీవుడ్ వర్గాల వారు అంటున్నారు.

# సీతమ్మ ఎగ్జిట్ తో యామీ గౌతమ్ సీన్లోకి!



బాలీవుడ్ డైరెక్టర్ ఆనంద్ ఎల్ . రాయ్ ధనుష్, కృతి సనన్ జంటగా 'తేరే ఇష్క్ మే' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. - అత్రాంగిరే - తర్వాత ధనుష్ తో ఆనంద్ తెరక్కిస్తోన్న మరో చిత్రం కావడంతో? ఈరేంజ్ బజ్ క్రియేట్ అవుతోంది. - గుడ్ లక్ జెర్రీ -, -% రక్షాబంధన్ - లాంటి సినిమాల వైఫల్యం తర్వాత ఆనంద్ ఎల్ . రాయ్ నుంచి రిలీజ్ అవుతోన్న చిత్రమిది. దీంతో ఈ సినిమాతో ఎలాగైనా కంబ్యాక్ అవ్వాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు తగ్గట్టే మార్కెట్లో బజ్ నెలకొంది. కాగా ఈ సినిమా సెట్స్ ఉండగానే ఆనంద్ మరో ప్రాజెక్ట్ కూడా సెట్ చేస్తున్నారు. - నయి నవేలీ - అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. భారతీయ జానపద కథలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన హారర్ కామెడీ కథగా తెలుస్తోంది. ఇందులో హీరోయిన్ గా కృతిసనన్ ఎంపికైంది. తేరే ఇష్క్ మే%-%లో కృతి పెర్ఫార్మెన్స్ చూసి మరోసారి హీరోయిన్ ఛాన్స్ తనకే ఇచ్చాడు ఆనంద్. అయితే ఇప్పుడా ప్రాజెక్ట్ నుంచి కృతిసనన్ అనూహ్యంగా తప్పుకుంది. ఆమె ఎందుకు ఎగ్జిట్ అయిందన్నది తెలియదు గానీ ..మరో ఆలోచన లేకుండా రాయ్ అదే పాత్రకు యామీ గౌతమ్ ని ఎంపిక చేసారు. కృతి కంటే ఇప్పుడా పాత్రకు యామీ పర్ఫెక్ట్ గా సూటవుతుందని చిత్ర వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో కృతిసనన్-ఆనంద్ ఎల్ రాయ్ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ ఏవైనా తలెత్తాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరి అసలు కారణం ఏంటి? అన్నది తెలియాలి. ఈ ఏడాది చివరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని రాయ్ టీమ్ ప్లాన్ చేస్తోంది. ఇంతలోనే కృతి సనన్ తప్పుకోవడం..ఆమె స్థానంలోకి యామీ గౌతమ్ రావడం అంతా వేగంగా జరిగిపోయాయి. ప్రస్తుతం యామీ సక్సెస్ పరంగా మంచి స్వింగ్ లో ఉంది. %-%ఆర్టికల్ 370%-, -%ఓఎమ్ జీ 2%-% లాంటి శక్తివంతమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిం చింది. త్వరలో - హక్ - అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇంతలోనే ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో నటించే అరుదైన అవకాశం ఒడిసి పట్టుకుంది.




# రవితేజ 'మాస్ జాతర'.. సరైన మెలోడీ సాంగ్ ఆగయా..

టాలీ వుడ్ మాస్ మహా రాజా రవి తేజ ఇప్పుడు మాస్ జాతర మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమ వుతున్న విషయం తెలిసిందే. కంప్లీట్ మాస్ ఎంటర్టైనర్ గా భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. అక్టోబర్ 31వ తేదీన రిలీజ్ అవ్వనుంది. దీంతో మేకర్స్ ఇప్పటికే ప్రమోషన్స్ ను స్టార్ట్ చేశారు. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్, టీజర్ కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఆడియన్స్ లో సాలిడ్ బజ్ క్రియేట్ అయింది. దీంతో సినీ ప్రియులు, రవితేజ ఫ్యాన్స్.. మంచి హోప్స్ పెట్టుకున్నారు. అయితే మ్యూజికల్ ప్రమోషన్స్ లో భాగంగా ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన రెండు సాంగ్స్ కూడా ప్రేక్షకులను మెప్పించాయి. సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి. భీమ్స్ సిసిరోలియో అందించిన మ్యూజిక్ కు ఫిదా అయ్యారు. సాంగ్స్ అదిరిపోయాయని అంతా కామెంట్లు పెట్టారు. తాజాగా మేకర్స్ మరో సాంగ్ ను రిలీజ్ చేశారు. కంప్లీట్ మాస్ ఎంటర్టైనర్ నుంచి సరైన మెలోడీ హుడియో హుడియో ప్రోమోను సోమవారం ఉదయం విడుదల చేశారు. నా గుండె గాలిపటమల్లె ఎగరేసేవే అంటూ సాగుతున్న సాంగ్ ను దేవ్ రాయగా.. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేశారు. హేశం అబ్దుల్ వాహిద్ తో కలిసి ఆయన ఆలపించారు. రవితేజ - శ్రీలీలపై చిత్రీకరించిన ఈ సాంగ్ కూడా అందరినీ ఆకట్టుకుంటోంది. చాలా బాగుందని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. లిరిక్స్, కంపోజిషన్, వాయిస్ అన్నీ బాగున్నాయని చెబుతున్నారు. చార్ట్ బస్టర్ సాంగ్ అంటూ ట్రెండ్ చేస్తున్నారు. విజువల్స్ చాలా రిచ్ గా ఉన్నాయని అంటున్నారు. రవితేజ, శ్రీలీల లుక్స్ సూపర్ అని కామెంట్లు పెడుతున్నారు. సినిమా కోసం వెయిటింగ్.. మంచి హిట్ అయ్యేలా ఉందని కూడా అంచనా వేస్తున్నారు. కాగా, పక్కా మాస్ కమర్షియల్ ఎలిమెంట్స్ తో రూపొందుతున్న ఆ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫోర్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. లక్ష్మణ్ బేరి, నితీష్ నిర్మల్ , రితు పి సూద్, కృష్ణ కుమార్, పాండు చిరుమామిళ్ల సహా పలువురు నటిస్తున్నారు. మరి సినిమా ఎలా ఉంటుందో చూడాలి.


# చీరకట్టుతో చెమటలు పట్టిస్తున్న బేబమ్మ.. ఇంత సోయగాన్ని ఎలా మిస్ అయ్యాం?



కన్నడ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న కృతి శెట్టి తొలిసారి.. డైరెక్టర్ సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సన దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంలో చేసిన 'ఉప్పెన' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ సినిమాలో బేబమ్మ పాత్రలో నటించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది కృతి శెట్టి. మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా, కృతి శెట్టి హీరోయిన్గా వచ్చిన ఈ సినిమా అతి తక్కువ సమయంలోనే 100కోట్ల క్లబ్లో చేరి సంచలనం సృష్టించింది. ఇద్దరికీ ఇది తొలి చిత్రమైనా.. తమ నటనతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్నారు. ఈ సినిమా తర్వాత నానితో శ్యామ్ సింగరాయ్, నాగచైతన్యతో బంగార్రాజు వంటి చిత్రాలు చేసి హ్యాట్రిక్ సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలోకి వచ్చిన మొదట్లోనే హ్యాట్రిక్ అందుకున్న హీరోయిన్గా కూడా రికార్డు సృష్టించింది కృతి శెట్టి. ఆ తర్వాత పలు సినిమాలలో అవకాశాలు లభించాయి. కానీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయింది. అందులో భాగంగానే వరుస పరాజయాలు తలుపు తట్టడంతో కొంతకాలం ఇండస్ట్రీకి కూడా దూరమైంది ఇప్పుడిప్పుడే మళ్లీ తనను తాను కం బ్యాక్ చేసుకోవాలని చూస్తున్న కృతి శెట్టి.. ఇటు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటోలతో ప్రేక్షకులను అలరిస్తోంది. మొదట్లో పద్ధతిగా కనిపించి, ఆ తర్వాత గ్లామర్ డోస్ పెంచిన ఈమె తన అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈసారి ఏకంగా చీరకట్టుతోనే చూసే ఆడియన్స్ కు చెమటలు పట్టించేసింది కృతి శెట్టి. తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఇన్ని రోజులు ఇంత అందాన్ని ఎలా మిస్ అయ్యాం అంటూ కామెంట్లు చేస్తున్నారు. శారీ విషయానికి వస్తే.. ఎంబ్రాయిడరీ నెట్టెడ్ లైట్ ఆరెంజ్ కలర్ తో డిజైన్ చేసిన చీరను కట్టుకొని , అందుకు కాంబినేషన్లో స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించింది. ఫ్రంట్ డీప్ వీ నెక్ తో డిజైన్ చేసిన బ్లౌజ్ లో తన ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా జుట్టును వదులుగా వదిలేసి సింపుల్ జువెలరీ తో తన మేకోవర్ ను ఫినిష్ చేసింది. ఇందులో నడుము, ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు, అటు ఫేస్ ఎక్స్ప్రెషన్స్ కి కుర్రకారు ఫిదా అయిపోతున్నారు. పైగా ఈ ఫోటోలకు దేశీ గర్ల్ వైబ్స్



అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ముఖ్యంగా ఈమె అందాలను చూసి ఏఐ జనరేటర్ లాగా ఉంది అని కామెంట్లు చేస్తుంటే.. మరికొంతమంది లవ్, ఫైర్, స్మైల్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఇంకొంతమంది నువ్వే నా జాన్ అని కామెంట్లు పెడుతున్నారు. ఇలా ఎవరికి వారు తమ ప్రేమను ఒలకబోస్తూ కృతి శెట్టి ఫోటోలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కృతి శెట్టి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఈ ముద్దుగుమ్మ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తమిళంలో ఒక సినిమాలో నటిస్తోంది.





# విద్యార్థులకు సమంత విలువైన సలహా!

చదువు పేరుతో పిల్లలపై పాఠశాలలు, కళాశాలల ఒత్తిడి ఎక్కువవుతోందన్నది వాస్తవం. ర్యాంకుల కోసం బట్టీ పట్టించే తీరు మారాలని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా? అవి అక్కడికే పరిమితమవుతున్నాయి. ఇళ్ల వద్ద తల్లిదండ్రులు కూడా ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో? పలు సూచనలు సలహాలు సైతం ప్రభుత్వాలు జారీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా నటి సమంత ఈ అంశంపై మాట్లాడింది. జీవితానికి మంచి మార్కులు, గ్రేడులే ముఖ్యం కావని మానవతా విలువలు కూడా అంతే అవసరమన్నారు. చదువుతో పాటు మంచి విలువలు ఉండేలా పిల్లలకు అన్ని రకాల విద్యలు నేర్పించాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సమయం దొరకడం లేదని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని విద్యార్థులకు సూచించారు. తాను విద్యార్థిగా ఉండి చాలా కాలమైందని.. కానీ ప్రస్తుతం విద్యార్థుల పడుతోన్న బాధలు, ఇబ్బందుల గురించి పత్రికల్లో , సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు చూస్తుంటే గుండె తరుక్కు పోతుందన్నారు. పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారనిపిస్తుందన్నారు. తాను స్కూల్ చదువుకుంటోన్న రోజుల్లో అలాంటివి ఏవీ లేవనిస్నేహం, దయ, సానుభూతి, ఇతరుల పట్ల గౌరవం వంటి లక్షణాలే తనకు జీవితంలో ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. మంచి మనిషిగా ఎలా ఉండాలో పాఠశాల నేర్పిస్తుందన్నారు. అప్పుడు నేర్చుకున్నవే జీవితంలో ఎలా ముందుకు వెళ్లాలో సహకరిస్తాయంది. జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా నిలబడే ధైర్యాన్ని కూడా పాఠశాల దశ నుంచే పిల్లలు అలవాటు చేసుకోవాలన్నారు. ఇలాంటి అంశాలతో కూడిన పాఠ్యాంశాలను జోడిస్తే బాగుంటుందన్నారు. 2023 లో దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. మహారాష్ట్రలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయని గుర్తు చేసారు. సమంత సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా ఉంటారన్న సంగతి తెలిసిందే. సొంతంగా చారిటీలను కూడా నిర్వహిస్తున్నారు. అనాధశ్రమాలు, పిల్లలను చదివించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు.ప్రస్తుతం సమంత నటిగా సినిమాలు చేయని సంగతి తెలిసిందే. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లకు పని చేస్తోంది. కొత్త సినిమాలకు సంబంధించి అప్ డేట్స్ త్వరలో వచ్చే అవకాశం ఉంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332